

పెద్దిరెడ్డి ఇసుక నిల్వలపై కొనసాగుతున్న దాడులు

- అడివిచెరువు మార్గంలోని 2202 క్యూబిక్ మీటర్ల ఇసుక సీజ్
- 3303 టన్నులు.. విలువ రూ.13 లక్షలు

ములకలచెరువు, జూలై 15: మండలంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోగు చేసిన ఇసుక నిల్వలపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా సోంపల్లె పంచాయతీ అడివిచెరువు మార్గంలోని ఇసుక నిల్వలను సోమవారం అధికారులు సీజ్ చేశారు. మదనపల్లె డివిజినల్ గనులు, భూగర్భశాఖ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, సర్వేయర్ దుర్గాదేవి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్‌ఈబీ సీఐ రామ్మోహన్, ఎస్ఐ తిప్పేస్వామి, ఆర్ఐ వీరాంజనేయులు తదితరులు ఇసుక నిల్వలను పరిశీలించారు. ఇక్కడున్న ఇసుక నిల్వలు 2202 క్యూబిక్ మీటర్లుగా గుర్తించారు. 3303 టన్నులు ఉన్న ఇసుక విలువ రూ.13 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. కాగా ములకలచెరువు మండలం సోంపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లె సమీపంలో ఇటీవల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోగు చేసిన రూ.17 కోట్ల విలువైన 41 వేల టన్నులు ఉన్న ఇసుక కొండలను సీజ్ చేసిన విషయం విదితమే. వైసీపీ ప్రభుత్వ పాలనలో పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుం సమీపంలోని సంగమేశ్వరస్వామి ఆలయం సమీపంలోని పాపాఘ్ని నుంచి ఈ ఇసుకను ఇక్కడికి తరలించారు. ఈ ఇసుక కొండలపై కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలతో ఇటీవల అధికారుల బృందం సీజ్ చేశారు. ఈ ఇసుకకు సంబంధించి కూడా గనులు, భూగర్భశాఖ అధికారులు హైదరాబాదుకు చెందిన కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గంలో పోగు చేసిన ఇసుక నిల్వలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

49 టన్నుల ఇసుక సీజ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిమ్మనపల్లి, జూలై 15: మండలంలోని బాహుదా ప్రాజెక్టులో నుంచి ఇసుక అక్రమంగా తవ్వి డంప్ చేసిన 49 టన్నుల ఇసుకను అధికారులు సోమవారం సీజ్ చేశారు. బాహుదాలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఆదివారం ఆంధ్రజ్యోతిలో 'బాహుదాలో ఇసుక మాఫియా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో సోమవారం తహసీల్దార్ బాలాజీరాజు తన సిబ్బందితో సంఘటనాస్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న 49 టన్నుల అక్రమ ఇసుకను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉచిత ఇసుక రీచ్‌లను ప్రభుత్వం ఇంకా కేటాయించలేదని తెలిపారు. అలాగే మండలంలో ఎక్కడే గాని ఇసుక రీచ్‌లు లేవని ఇసుక రీచ్‌లు లేకున్నా కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అలాంటి వారిపై కేసుల నమోదుతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని, హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంప్రసాద్, వీఆర్వో నాగరాజు, గ్రామసేవకులు పాల్గొన్నారు.



మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



కోరలు చాస్తున్న డెంగ్యూ

- రోజురోజుకు విజృంభిస్తున్న జ్వరాలు
- ఇప్పటివరకు 81 డెంగ్యూ, 3 మలేరియా కేసులు
- అనధికారికంగా ఇంకెన్నో..
- కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- మురికికూపాలుగా మున్సిపాలిటీలు
- ఆందోళనలో ప్రజలు

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): డెంగ్యూ, మలేరియా కోరల్లో జిల్లా చిక్కుకుంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రజలు జ్వరాల బారిన పడి వేలాది రూపాయలు ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారమే.. జిల్లాలో ఆరు నెలల్లో 81 డెంగ్యూ, 3 మలేరియా కేసులు నిర్ధారణ అయ్యాయి. అనధికారికంగా ఎన్ని కేసులో చెప్పడం కష్టమే. జ్వరాల బారిన పడిన వారితో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ఇదే సమయంలో మున్సిపాలిటీలు మురికికూపాలుగా మారడంతో జిల్లాలో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఎక్కడ చూసినా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోజురోజుకు జ్వరాల తీవ్రత పెరుగుతూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకుని జ్వరాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విజృంభిస్తున్న డెంగ్యూ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 1281 డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా అందులో 81 కేసులు నిర్ధారణ అయ్యాయి. ఈ లెక్కన అనుమానిత కేసుల్లో 7 శాతం వరకు నిర్ధారణ అయినట్లు. ఇది కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇంకెన్ని కేసులు నమోదయ్యాయో చెప్పడం కష్టమే. ఈ స్థాయిలో డెంగ్యూ ప్రబలడం.. ప్రమాదకర స్థితిగానే చెప్పవచ్చు. ఒకటి రెండు రోజులు జ్వరం రాగానే జనాలు భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగెడుతున్నారు. వచ్చింది ఏ జ్వరమో తెలియక మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ నిర్ధారిత పరీక్షల కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. నిర్ధారణ అయిన తర్వాత చికిత్స తడిసి మోపెడు అవుతోంది. రోగి కనీసం రెండు, మూడు రోజుల పాటు ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సి వస్తోంది. డెంగ్యూ జ్వరం బారిన పడిన వాళ్లు.. ఎంత తక్కువ అనుకున్నా ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే రూ.10 వేల వరకు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. దీనివల్ల పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో 1,32,008 మంది జ్వరపీడితులకు మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా అందులో 3 కేసులు నిర్ధారణ అయ్యాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో చేసే నిర్ధారణ పరీక్షలను పరిగణలోకి తీసుకుంటే.. ఈ లెక్క చాలా ఎక్కువగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. మదనపల్లె డివిజన్‌లో జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 468 ఎలీసా పరీక్షలు నిర్వహించారు. అందులో 5 డెంగ్యూగా నిర్ధారణ అయ్యాయి. 3107 మలేరియా పరీక్షలు నిర్వహించగా ఒకటి కూడా నిర్ధారణ కాలేదు.

విజృంభిస్తున్న జ్వరాలు

నెల రోజులుగా నైరుతి రుతుపవనాలు, తుఫాన్ కారణంగా వర్షాలు పడుతుండడంతో.. దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. ఫలితంగా జిల్లాలో ఏ పల్లె, పట్టణం చూసినా జ్వరపీడితులే కనిపిస్తున్నారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలతో పాటు టైఫాయిడ్ కూడా ప్రమాదకర స్థాయిలో కనిపిస్తోంది. ఎక్కువగా చిన్నపిల్లలు ఈ జ్వరాల బారినపడుతుండడం ఆందోళన కలిగించే అంశమని తల్లిదండ్రులు వాపోతున్నారు.

దోమల నివారణ చర్యలెక్కడ

జిల్లా ఈ విధంగా జ్వరాల కోరల్లో చిక్కుకుంటే దోమల నివారణకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



పీలేరులో చెత్తతో నిండిపోయిన అయ్యపునాయునిచెరువు సప్లయ్ ఛానల్

అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో జూన్ నెలను దోమల నివారణా నెలగా ప్రకటించి చర్యలు చేపట్టారు. అయితే క్షేత్రస్థాయిలో దోమల నివారణకు చర్యలు తీసుకున్న ఆనవాళ్లు కనిపించడం లేదు. రాయచోటి మునిసిపాలిటీ కొత్తపేట రామాపురంలో పలువురు చిన్నారులు డెంగ్యూ బారిన పడ్డారు. ఆరేడు నెలలుగా దోమల నివారణకు మునిసిపాలిటీ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలువలు మురికినీటితో ఉండడంతో దోమలు నిల్వ ఉంటున్నాయని పేర్కొంటున్నారు. ఎప్పుడో నెలకు ఒకసారి కాలువలు శుభ్రం చేస్తారని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇళ్లలో దోమల బెడద తట్టుకోలేకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి పట్టణమంతా ఉందనే చెప్పవచ్చు. ప్రతిరోజూ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితే గ్రామ పంచాయతీలలో కనిపిస్తోంది. మురికినీటి కాలువలు శుభ్రం చేయడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. దీనివల్ల దోమలు పెరుగుతున్నాయి. అదే విధంగా జ్వరాలు కూడా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

15 రోజులకు ఒకసారి కాలువలు శుభ్రం చేస్తున్నారు..

మాది పీలేరు పట్టణం. మా వీధిలో 15 రోజులకు ఒకసారి కాలువలు శుభ్రం చేస్తున్నారు. దీంతో దోమలు విపరీతంగా ఉంటున్నాయి. రెండు రోజుల నుంచి చలి జ్వరంతో బాధపడుతున్నా.

- రమణ, జ్వరపీడితుడు, పీలేరు

రాత్రి హంస వాహనంపై సౌమ్యనాథస్వామి



హంస వాహనంపై సౌమ్యనాథుడు

నందలూరు, జూలై 15: నందలూరు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం ఉదయం పల్లకిసేవలో ఆలయ ప్రధాన అర్చకులు సునీల్‌స్వామి బృందం ఆధ్వర్యంలో సౌమ్యనాథ స్వామి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి ఊరేగింపులో మహిళలు నిర్వహించిన కోలాట నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి హంసవాహనంపై సౌమ్యనాథుడు శ్రీదేవి భూదేవితో కలిసి విశేష అలంకరణలో మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో గంటా వాసుదేవయ్య, పల్లె సుబ్రమణ్యం, చక్రాల రామసుబ్బన్న, జంగంశెట్టి సుబ్బయ్య, మోడపోతుల రాము తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

ఉత్సవాల్లో భాగంగా నాలుగోరోజు మంగళవారం ఉదయం పల్లకిసేవ, గ్రామోత్సవం, తిరుమంజనం, రాత్రికి సింహవాహనంపై సౌమ్యనాథస్వామి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు టీటీడీ సూపరింటెండెంట్ హనుమంతు, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తెలిపారు.



ఉదయం పల్లకీసేవలో సౌమ్యనాథుడు

జీతాలెప్పుడిస్తారు..

- 15 నెలలుగా జీతాలు పెండింగ్ ... ఇచ్చేవరకు పోరాటాలు కొనసాగిస్తాం
- కలెక్టరేట్ ఎదుట ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల ధర్నా

రాయచోటి (కలెక్టరేట్), జూలై 15: జిల్లాలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 15 నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు ధర్నా చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న 450 ఉద్యోగులు డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి కలెక్టరేట్ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలు, గౌరవవేతనం ఇవ్వకపోవడంతో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలతో జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని, 15 నెలలుగా జీతాలు రావాల్సి ఉంటే అందులో 2 నెలల జీతాలు మాత్రమే చెల్లించారని, మిగిలిన 13 నెలల జీతాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకులు మధుకర్, సిద్దయ్య మాట్లాడుతూ గతంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తే రెండు నెలల జీతం మాత్రమే ఇచ్చారని వాపోయారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాల కోసం అధికార యంత్రాంగంతో మాట్లాడి వీలైనంత త్వరలో జీతాలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రవీంద్ర, రామయ్య, వంశీ, ధనశేఖర్, పద్మజ, నాగబసిరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు

చీకలబైలు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొని ఇరువురు యువకుల మృతి
- బాటవారిపల్లెలో విషాదఛాయలు



ప్రమాద స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

మదనపల్లె అర్బన్, జూలై 15: మదనపల్లె-బెంగళూరు జాతీయ రహదారి చీకలబైలు చెక్‌పోస్టు వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనం ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తాలుకా పోలీసుల కథనం మేరకు... పెద్దమండ్యెం మండలం కలిచెర్ల పంచాయతీ బాటవారిపల్లెకు చెందిన ఎర్రగొళ్ల వెంకటరమణ, శివమ్మ దంపతుల కుమారుడు మోహన (18) ఇంటర్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ఎర్రగొళ్ల చిన్నరెడ్డెప్ప, ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు వై.సాయికుమార్ (23) డిగ్రీ పూర్తి చేసి బెంగళూరులో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. వీరిద్దరూ వరుసకు అన్నదమ్ములు. సోమవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం రాయల్పాడుకు సొంత పనులపై ద్విచక్ర వాహనంలో వెళ్లారు. అక్కడి నుంచి సొంత ఊరికి వారిరువురూ బయలుదేరారు. మార్గమధ్యంలో చీకలబైలు చెక్‌పోస్టు సమీపంలో మదనపల్లె నుంచి బెంగళూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. వెనక చక్రం కింద పడి సాయికుమార్ తల నుజ్జునుజ్జయింది. వెనకవైపు కూర్చున్న మోహన రోడ్డుపై పడి తలకు వెనుక వైపు గాయమై సంఘటనాస్థలంలోనే ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తాలుకా పోలీసులకు అందడంతో వారు అక్కడికి చేరి వివరాలను సేకరించారు. మృతదేహాలను మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటినట్లు తాలుకా సీఐ శేఖర్ తెలిపారు.

బాటవారిపల్లెలో విషాదఛాయలు

పెద్దమండ్యెం మండలం కలిచెర్ల గ్రామం బాటవారిపల్లెలో అన్నదమ్ముల బిడ్డలు ఇద్దరు రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. రెండు కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో మోహన తండ్రి ఎర్రగొళ్ల వెంకటరమణ గతంలో మృతి చెందడంతో తల్లి వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. వీరి బంధువులు, మిత్రులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి చేరుకుని రోదించడం చూపరులను కంటతడి పెట్టించింది.



మృతి చెందిన మోహన, సాయికుమార్ ఫైల్‌ఫొటోలు



తంబళ్లపల్లెలో ఎడారి పంట

- మూడు ఎకరాల్లో ఖర్జూర సాగు
- మూడున్నర సంవత్సరాలకు వస్తున్న దిగుబడి
- ఒక్కో చెట్టుకు 4 నుంచి 10 వరకు గెలలు
- మార్కెట్లో కిలో రూ.100 నుంచి రూ.200తో విక్రయాలు



కోతకు సిద్ధంగా ఉన్న ఖర్జూర కాయలు



ఖర్జూర కాయలను పక్షుల నుంచి రక్షించడానికి గెలకు కట్టిన తెల్లటి కవర్లు

తంబళ్లపల్లె, జూలై 15: గల్ఫ్ దేశాల్లోని ఎడారి ప్రాంతాల్లో మాత్రమే పండే ఖర్జూరం...ఇప్పుడు తంబళ్లపల్లెలో పండుతోంది. కరువు నేలగా పేరు గాంచిన ఈ ప్రాంతంలో నీటి ఎద్దడిని తట్టుకుని పండే పంటలను అన్వేషించి మూడున్నరేళ్ల క్రితం ఖర్జూర సాగుకు శ్రీకారం చుట్టి మంచి దిగుబడితో సత్ఫలితాలను పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు తంబళ్లపల్లె మండలం పరుసతోపు పంచాయతీ దబ్బలగుట్టపల్లెకు చెందిన అన్నదమ్ములు ఆర్.వెంకటరెడ్డి, పాపిరెడ్డి. రాజస్థాన్ రాష్ట్రంలోని జయపూర్‌లో అతుల్ కంపెనీ నుంచి బర్హీ జాతికి చెందిన ఖర్జూర మొక్కలను 2020 నవంబరులో తెప్పించారు. ఒక్కో మొక్కను రూ.4500తో కొనుగోలు చేయగా రవాణా చార్జీలు, భూమిలో నాటే ఖర్చు కలిపి రూ.5 వేలు వరకు వచ్చింది. మొక్కకు మొక్కకు ఎటుచూసినా 22 అడుగుల దూరం ఉండేలా 3 అడుగుల లోతు గొయ్యి తీసి నాటించారు. మూడు ఎకరాలకు కలిపి 210 (ఎకరాకు 70 మొక్కలు చొప్పున) మొక్కలను నాటారు. ఎకరాకు 70 నుంచి 80 మొక్కలు నాటుకోవచ్చు. ఇందులో ఒక్కో తోట వద్ద ఆడ చెట్లకు క్రాసింగ్ కోసం 8 మగ ఖర్జూర మొక్కలను నాటారు. ఇలా ఇద్దరూ కలిపి మూడు ఎకరాల్లో (ఒక్కొక్కరు ఒకటిన్నర ఎకరంలో) పంట సాగు చేశారు. మొక్కలను మూడు సంవత్సరాల పాటు జాగ్రత్తగా సంరక్షించారు. పంటకు మన ప్రాంతం అనుకూలించడంతో మూడున్నర సంవత్సరాల క్రితం నాటిన మొక్కలు ఈనెల రెండో వారం నుంచి దిగుబడిని ఇవ్వడం ప్రారంభించాయి.

చీడపీడల సమస్య తక్కువ

ఖర్జూరపు పంట సాగుకు మొదట్లో పెట్టుబడి ఖర్చు ఎక్కువగా వచ్చినా చీడపీడల సమస్య తక్కువగానే ఉంటుంది. మొక్క నాటిన కొన్ని నెలలకు సాధారణంగా కాండంలో పురుగు ఆశిస్తుంది. అవి కంటికి కనిపించవు. వాటిని గుర్తించి నివారించకపోతే చెట్టు నిలువునా ఎండిపోతుంది. ఈ సమస్య తలెత్తకుండా ఉద్యాన అధికారుల సూచనల మేరకు మందులు చిగుళ్ల నుంచి మొదళ్ల వరకు పిచికారీ చేయాల్సి ఉంటుంది. తర్వాత చెట్లకు పిందె పట్టి కాయలు పక్వానికి వచ్చే సమయంలో పక్షులు, ఉడతల బారి నుంచి పంటను కాపాడుకోవాలి. దీనికోసం కాయలు పైకి కనిపించకుండా గెలలకు తెల్లటి ప్లాస్టిక్ కవరును కట్టుకోవాలి. చెట్టు ఒక్కసారి నాటుకుంటే 50 ఏళ్లకు పైగా ఫలసాయం పొందవచ్చు. ఏడాదికి ఒకసారి మాత్రమే పంట వస్తుంది.

నీరు.. రసాయనాల అవసరం తక్కువ

ఖర్జూరపు పంటకు నీటితో పాటు రసాయనాల అవసరం చాలా తక్కువ. వర్షాకాలంలో అయితే నీటి అవసరం ఉండదు. వేసవి కాలంలో అవసరాన్ని బట్టి మూడు నుంచి నాలుగైదు రోజులకు ఒకసారి తడులు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిందు సేద్యం ద్వారా అవసరాన్ని బట్టి చెట్లకు నీటిని అందిస్తున్నారు. చెట్లు మొదళ్లలో మేక, గొర్రెలు, పశువుల పేడను ఎరువులుగా అందిస్తున్నారు.

నాటిన మూడున్నరేళ్లకు కాపు

మొక్క నాటిన మూడున్నర సంవత్సరాలకు సరిగ్గా ఖర్జూర చెట్లు కాపునకు వచ్చాయి. సాధారణంగా ఆడ చెట్లకు ఫిబ్రవరిలో పూత రావడం ప్రారంభమవుతుంది. తోటలో ఉన్న మగ ఖర్జూర చెట్లు కేవలం పూత మాత్రమే పూస్తాయి. ఆ పూతను ఎండబెట్టి ఆ పుప్పొడితో..ఆడ చెట్లకు వచ్చిన పూతతో పరపరాగ సంపర్కం (క్రాసింగ్) చెయ్యాలి. ఒక వేళ మగ చెట్లు లేకుంటే ఈ పుప్పొడి రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా దొరుకుతుంది. తోటలో చెట్టుకు ఉన్న ప్రతి గెలకు ఈ ప్రక్రియ చేపట్టాలి. క్రాసింగ్ ప్రక్రియ పూర్తయ్యాక ఆడ చెట్లకు పూసిన పూత ఫలదీకరణం చెంది పిందెలు అయి గెలలుగా తయారవుతాయి. ప్రస్తుతం తోటలో ఉన్న ఒక్కో చెట్టుకు సరాసరి 4 నుంచి 10 గెలల వరకు వచ్చాయి. ఒక్కో గెల సుమారు 10 కిలోలకు పైగా బరువు ఉంటుంది. జూలై రెండో వారం నుంచి కాయల దిగుబడి ప్రారంభమైంది. తొలి పంట కాబట్టి ఒక్కో చెట్టుకు సుమారు 80 నుంచి 100 కిలోలకు పైగా దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. చెట్ల వయసు పెరిగే కొద్దీ దిగుబడి (చెట్టుకు వచ్చే గెలలు) పెరుగుతుంది.


ఆన్‌లైన్ ద్వారా విక్రయాలు

ఖర్జూర కాయలు పసుపు రంగులోంచి నారింజ రంగులోకి వచ్చే సమయంలో జాగ్రత్తగా కోసుకుని మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. మంచి పోషక విలువలు కలిగిన ఈ కాయల గురించి ఈ ప్రాంతం వాళ్లకు పెద్దగా తెలియకపోవడంతో కొనేవారు తక్కువ. కాయల గురించి తెలిసిన వారు తోట వద్దకు వచ్చి తీసుకువెళ్తున్నారు. తోట వద్ద కిలో రూ.150లతో అమ్ముతున్నారు. అయితే రైతుల కొడుకులు ఉద్యోగరీత్యా బెంగళూరు నగరంలో ఉండటంతో వీఆర్ పార్క్స్- ఫ్రెష్ బర్హీ డేట్స్ పేరుతో ఆన్‌లైన్‌లో విక్రయాలు చేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా, మార్కెట్లో కిలో రూ.100 నుంచి 200లతో ఇప్పటికి సుమారు 600 కిలోల వరకు విక్రయించినట్లు వారు తెలిపారు.



తోటలో ఉన్న మగ ఖర్జూర చెట్టు వద్ద రైతు పాపిరెడ్డి

సాగుకు మన ప్రాంతం అనుకూలం..



ఖర్జూర సాగుకు మన ప్రాంతం అనుకూలంగా ఉంది. తక్కువ నీటితో సాగయ్యే పంటల గురించి ఆరా తీస్తే ఖర్జూర పంటల గురించి తెలిసింది. దీంతో రాజస్థాన్ నుంచి తెప్పించి నాటాము. నాకు తెలిసి మన ప్రాంతంలో ఎక్కడా ఈ పంట లేదు. నాటిన మూడున్నర ఏళ్లకు సరిగ్గా కాపు వచ్చింది. కాయలు మంచి నాణ్యతతో తీపిగా ఉన్నాయి. తొలి కాపు కాబట్టి ఒక్కో చెట్టుకు సుమారు 100 కేజీలకు పైగా దిగుబడి వస్తుందని ఆశిస్తున్నాం. పంట సాగు కొంచెం కష్టంతో కూడుకున్నది. చెట్టు ఆకులకు చివరన పొడవాటి ముళ్లు ఉంటాయి. దీంతో చెట్టు పెరిగే కొద్ది రెమ్మలు కత్తిరించడం, ప్రతి చెట్టు గెలకు క్రాసింగ్ చెయ్యాల్సి రావటం వంటి పనులు కష్టతరమవుతోంది.

- ఆర్.వెంకటరెడ్డి, ఖర్జూర సాగు రైతు, దబ్బలగుట్టపల్లె



అక్రమ కొళాయిల దందా

- వేలల్లో కమర్షియల్ బిల్డింగులు... వందల్లో కొళాయి కనెక్షన్లు
- సిబ్బంది చేతివాటం.. అధికారుల అవినీతి
- ఎర్రగుంట్ల నగర పంచాయతీ ఆదాయానికి భారీగా గండి
- ఈ ప్రభుత్వంలోనైనా చర్యలు తీసుకుంటారా...?

ఎర్రగుంట్ల, జూలై 15: స్థానిక నగర పంచాయతీలో అక్రమ కొళాయిల కనెక్షన్ల దందా కొనసాగుతోంది. సుమారు 2వేల అక్రమ కొళాయిలతో పాటు వాటికి మోటార్లు కూడా బిగించుకుని భారీగా నీరు వారుడుతు న్నారు. ఇటీవల ఈ అక్రమ దందా మరింతగా పెరిగినట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాధారణ కొళాయి కనెక్షన్లు తీసుకుని కమర్షియల్‌గా వాడుతున్నారు. దీంతో నగరపంచాయతీకి భారీగా నష్టం వాటిల్లు తోం ది. వీటికి తోడు వాటర్‌సర్వీసింగ్ సెంటర్లు, పెద్ద పెద్ద భవంతులకు అక్రమంగా కొళాయిలు వాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



విచారణ చేసి రెగ్యులరైజ్ చేస్తాం

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో అక్రమంగా కొళాయి కనెక్షన్లు ఉంటే చర్యలు తీసుకుంటాం. త్వరలో అన్ని వీధుల్లోని కొళాయిలను పరిశీ లించి.. తగిన చర్యలు తీసుకుని రెగ్యులరైజ్ చేస్తాం. అలాగే సాధారణ కనెక్షన్స్ తీసుకుని కమర్షియల్‌గా వినియోగిస్తున్న వాటన్నింటిని కూడా రివైజ్ చేస్తాం. నీటి వినియోగంపై మీటర్లను కూడా ఏర్పాటు చేస్తాం. అప్పుడు ఎవరెంత నీటిని వినియోగించింది తెలుస్తుంది. దాన్నిబట్టి కమర్షియల్ కింద లెక్కకడతాం.

-రామక్రిష్ణయ్య, కమిషనర్ ఎర్రగుంట్ల

ఎర్రగుంట్లలోని ఇందిరానగర్, పుష్పగిరి మాన్యంలోనే 400 వరకు అక్రమ కొళాయి కనెక్షన్లు ఉన్నాయి. వీటి జోలికి వెళ్లకుండా ఓ కౌన్సిలర్, ఓ అధికారి అనధికారికంగా ఆదేశాలు ఇస్తున్నట్లు సమాచారం. దీంతో ఇక్కడి అక్రమ కొళాయి కనెక్షన్లు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. ఇక చాలా చోట్ల కమర్షియల్ కనెక్షన్లు ఉండాల్సి వుంది. కానీ ప్రజాప్రతినిధుల రెకమెండేషన్లు, అధికారుల అవినీతి, నిర్లక్ష్యంతో సాధారణ కనెక్షన్లు తీసుకున్నారు. ముఖ్యంగా మోటార్ సైకిళ్ల సర్వీసింగ్ పాయింట్లు, ఇతర దుకాణ దారులు, వాణిజ్య కాంప్లెక్స్ ఇలా అనేకం ఉన్నాయి. వీళ్ల బోరునీరు కాకుండా నేరుగా తాగునీటి మెయిన్ పైప్‌లైన్‌కు కనెక్షన్ తీసుకుని నీటిని వినియోగిస్తు న్నట్లు సమాచారం. దీంతో తాగునీరు భారీగా వృథా అవుతోంది.

డిపాజిట్లు, ట్యాక్స్ రూపంలో భారీగా నష్టం

కమర్షియల్ కొళాయిలకు డిపాజిట్ రూ.10వేలు చేయాల్సి ఉంటుంది. అలాగే సంవత్సరానికి రూ.1440 పన్ను కట్టాల్సి వుంది. సాధారణ కనెక్షన్స్‌కు రూ.4200 డిపాజిట్, సంవత్సరానికి రూ.720 పన్ను కట్టాల్సి వుంది. అలాగే భారీ ఇళ్లకు రూ.6900 డిపాజిట్ కట్టాల్సి వుంది. ఎర్రగుంట్ల నగరపంచాయతీలో 10880 ఇళ్లు ఉండగా.. కేవలం 5500 కొళాయి కనెన్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో భారీ భవనాలు చాలా



ఉన్నాయి. వీటన్నింటిలో చాలా వరకు సాధారణ కొళాయి కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించి పన్ను కూడా రూ.720 కడుతున్నారు. దీంతో నగర పంచాయతీ ఆదాయానికి డిపాజిట్ల రూపంలో, పన్ను రూపంలో భారీగా గండిపడుతోంది.

సిబ్బంది చేతివాటం...అధికారుల నిర్లక్ష్యం

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో సుమారు 2 వేల వరకు అక్రమ కొళాయిలు ఉన్నట్లు సర్వేలో తేలింది. అయితే ఈ కొళాయిలన్నీ నగర పంచాయతీ సిబ్బంది కొన్నింటిని.. అధికారుల, ప్రజాప్రతినిధుల మౌఖిక ఆదేశాలతో ఏర్పాటు చేసినట్లు సమాచారం. అలాగే కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతూ ఇష్టానుసారం కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ఓ ఫెవికాల్ అధికారి దందా మరి ఎక్కువైందన్న విమర్శలు కూడా లేకపోలేదు. ఇతను అవినీతికి కేర్‌ఆఫ్ అడ్రస్‌గా మారి నగర పంచాయతీలో చక్రం తిప్పుతున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు. ఇక సిబ్బంది అమ్యామ్యాలు తీసుకుని నేరుగా కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు సమాచారం. మరికొన్ని లబ్ధిదారులు డిపాజిట్లు ఇచ్చినా వారు కార్యాలయానికి చెల్లించకుండా కాజేసిన సంఘటనలు ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వంలో అవినీతికి అడ్డాగా నగరపంచాయతీ కార్యాలయం మారిందని, ఈ ప్రభుత్వంలోనైనా అక్రమ కొళాయిల దందాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

నేటి నుంచి అండర్-19 మెన్ జోనల్ క్రికెట్ పోటీలు

కడప (స్పోర్ట్స్), జూలై 15: కడపలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు ఏసీఏ అండర్-19 మెన్ ఇంటర్ జోనల్ స్థాయి వన్‌డే క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఇందులో కడప, రెస్ట్ ఆఫ్ సౌత్, క్రిష్ణా, రెస్ట్ఆఫ్ సెంట్రల్, విశాఖపట్నం, రెస్ట్ ఆఫ్ నార్త్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నట్లు క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్, సభ్యుడు ఎల్.మునికుమార్‌రెడ్డి తెలిపారు. రిమ్స్ సమీపంలోని వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ స్టేడియం, కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియంలలో ఈ మ్యాచ్‌లు ఆడనున్నట్లు వారు తెలిపారు.

తేదీ	ఏపి జట్ల మధ్య పోటీ	వేదిక
16న	కడప- రెస్ట్ ఆఫ్ సౌత్	వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియం
16న	క్రిష్ణా- రెస్ట్ ఆఫ్ సెంట్రల్	కేఎస్ఆర్ఎం క్రికెట్ స్టేడియం
16న	విశాఖపట్నం-రెస్ట్ ఆఫ్ నార్త్	కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియం
17న	కడప - క్రిష్ణా	వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియం
17న	రెస్ట్ఆఫ్‌సెంట్రల్ - రెస్ట్ఆఫ్‌నార్త్	కేఎస్ఆర్ఎం క్రికెట్ స్టేడియం
17న	విశాఖపట్నం - రెస్ట్ఆఫ్‌నార్త్	కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియం
18న	కడప- విశాఖపట్నం	వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియం
18న	రెస్ట్ఆఫ్‌సెంట్రల్-రెస్ట్ ఆఫ్‌సౌత్	కేఎస్ఆర్ఎం- క్రికెట్ స్టేడియం
18న	క్రిష్ణా- రెస్ట్ఆఫ్ నార్త్	కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియం
19న	ఆటకు విశ్రాంతి	
20న	విశాఖపట్నం- రెస్ట్ఆఫ్ సెంట్రల్	వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియం
20న	కడప- రెస్ట్ఆఫ్ నార్త్	కేఎస్ఆర్ఎం క్రికెట్ స్టేడియం
20న	క్రిష్ణా- రెస్ట్ ఆఫ్ సౌత్	కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియం
21న	రెస్ట్ ఆఫ్ నార్త్- రెస్ట్ఆఫ్ సౌత్	వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియం
21న	క్రిష్ణా- విశాఖపట్నం	కేఎస్ఆర్ఎం క్రికెట్ స్టేడియం
21న	కడప- రెస్ట్ ఆఫ్ సెంట్రల్	కేఓఆర్ఎం క్రికెట్ స్టేడియం

19న జిల్లా బీచ్ కబడ్డీ ఎంపిక పోటీలు

కడప (స్పోర్ట్స్) జులై 15: ఉమ్మడి కడప జిల్లా పురుషుల, మహిళల బీచ్ కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నగర శివారు ప్రాంత యోగివేమన యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓ.రవీంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.వెంకటసుబ్బయ్య, వర్కింగ్ సెక్రటరీ టి.శ్రీవాణి, తెలిపారు. ఎంపికైన జిల్లా టీమ్ వచ్చే ఆగస్టు 2, 3, 4, తేదీలలో నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలం ఇందుకూరుపేటలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాల్సివుందన్నారు. ఏదేని ఇతర వివరాలకు 6304309294, 9949304160 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వం మారినా కార్యాలయాల్లో మారని తీరు

- జిల్లా ఆసుపత్రిలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వార్డుగా బోర్డు



ప్రొద్దుటూరు, జూలై 15: టీడీపీ ప్రభుత్వం వచ్చి నెల రోజులు దాటినా.. ఇంకా చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి బొమ్మలు దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల పేర్లు మారినా... గత వైసీపీ ప్రభుత్వంలో పేర్లను ఇంకా కొనసాగిస్తున్నారు. ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ వార్డు ఇంకా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వార్డుగా బోర్డు కొనసాగుతోంది. ఆ బోర్డుకు ఇంకా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మనే ఉంది. దీన్ని ఆసుపత్రి అధికారులు తొలగించలేదు. ఇప్పటికైనా అధికారులు ఆసుపత్రిలో ఉన్న గత ప్రభుత్వానికి సంబం ధించిన బోర్డులు తొలగించే చర్యలు చేపట్టాల్సి వుంది.

గ్యారెంటీ పెన్షన్ స్కీం చట్టం రద్దు చేయాలి

- ఎస్టీయఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు



మాట్లాడుతున్న ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు

కడప (ఎడ్యుకేషన్), జూలై 15: ఉద్యోగుల మనోభావాలకు వ్యతిరేకంగా ఉన్న గ్యారెం టీ పెన్షన్ స్కీం గెజిట్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరం ఎస్టీఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీపీఎస్ రద్దు విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దాని గురించి పరిశీలించేలోపు అధికారులు గ్యారంటీ పెన్షన్ స్కీం అమలుపరిచే ఉత్తర్వులు ఇవ్వడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే గ్యారంటీ పెన్షన్‌స్కీం ఉత్తర్వులు రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి పాత పింఛను విధానానికి విధి విధానాలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మురళి, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రామచంద్ర, నాగరాజు, చంద్రశేఖర్, సలాం, శ్రీరామ్, ఎల్‌వీ శంకర్ పాల్గొన్నారు.

రైతాంగ విద్యుత్తు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జమ్మలమడుగు, జూలై 15: రైతుల విద్యుత్తు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉమ్మడి జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎస్.రమణ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు, దేవగుడి సబ్‌స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్లను, విద్యుత్తు లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పతంగే రామన్న రావు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పనులు చేయని అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా విద్యుత్తు సమస్యలు తలెత్తిన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు పనులు చేసేటప్పుడు భద్రత నియమాలు విధిగా పాటించాలని ఆదేశించారు. జమ్మలమడుగు ప్రాంతంలో విద్యుత్తు అంతరాయాలు అధికంగా ఉన్నాయని, ఇకమీదట ఎటువంటి పరిస్థితుల్లో పునరావృతం కాకూడదని హెచ్చరించారు. విద్యుత్తు లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మతులు చేసి అంతరాయాలను అరికట్టాలన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడైనా లోటల్టేజీ సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు ప్రమాదాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారుడు తమ విద్యుత్తు సమస్యలపై కార్యాలయానికి వచ్చినప్పుడు క్షేత్రస్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలన్నారు. విద్యుత్తు బకాయిల వసూళ్లపై సిబ్బంది దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాజగోపాల్, ఏఈ రాజబాబు, రామకృష్ణయ్య, శ్రీనివాసవర్మ, ఓబులేసు, సీతాంబరరెడ్డి, జూనియర్ ఇంజనీర్లు, జేఏవోలు విజయబాబు, అకౌంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు రమణ

ప్రజా సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చుపాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

రాయచోటి కలెక్టరేట్, జూలై 15: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలపై శ్రద్ధపెట్టి పరిష్కారించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల కార్యక్ర మంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలపై క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి సమస్యను పరిష్కారించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సత్య నారాయణ, ఎస్‌డీసీ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

రాయచోటిటౌన్, జూలై 15: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్ కమల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని నిర్వహించి.. 58 మంది ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యా దులను చట్ట పరిధిలో విచారించి త్వరిగతిన పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించి చట్ట పరిధిలో విచారించి త్వరిగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



ఎర్రచందనం దుంగలతో అటవీశాఖ అధికారులు

సిద్దవటం, జూలై 15: మండల పరిధిలోని లంకమల్ల అభయారణ్యంలో జిల్లా అటవీ శాఖాధికారి పీవీ సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకు సిద్దవటం ఫారెస్ట్ రేంజి అధికారి కళావతి ఆధ్వర్యంలో ఫారెస్ట్ స్పెషల్ స్పోర్ట్స్ టీమ్ కూంబింగ్ చేపట్టారు. కొంతమంది ఎర్రచందనం స్మగ్లర్లు చెట్లను నరుకుతుండగా దాడి చేయడంతో పారిపోయారని, నరికివేసిన 18 ఎర్రచందనం దుంగలను స్వాధీ నం చేసుకున్నారు. స్మగ్లర్ల కోసం స్పెషల్ టీం గాలింపు చర్యలు చేపడుతు న్నట్లు డిప్యూటీ రేంజి అధికారి ఓబులేశు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో పెంచలరెడ్డి, ఏబీవో హైమావతి, స్పెషల్ టీమ్ పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య



మృతి చెందిన బాలనాగమ్మ (ఫైల్‌ఫొటో)

ప్రొద్దుటూరు క్రైం, జూలై 15: స్థానిక నేతాజీనగర్‌కు చెందిన గుట్టమీది బాలనాగమ్మ (60) అనే వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. ఆమె వియ్యంకుడు జయచంద్రుడు పెట్రోలు పోసి నిప్పంటించడంతో మృతి చెందినట్లు ప్రొద్దుటూరు డీఎస్పీ మునిశేఖర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... బాలనాగమ్మ కుమారుడు సురేష్ స్థానికంగా పనిచేసేవాడు. ఇతను జయచంద్రుడు కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని అతను సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చి బాలనాగమ్మపై పెట్రోలు పోసి అంటించడంతో తీవ్ర గాయాలతో అమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా నిందితుడు జయచంద్రుడుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో వ్యక్తి మృతి



మన్యం అశోక్ మృతదేహం

గోపవరం, జూలై 15: మండలంలోని రెండో కాలనీకి చెందిన మన్యం అశోక్ (29) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. సోమ వారం సాయంత్రం 7గంటలకు తన గృహంలో విద్యుత్ వైర్లు మరమ్మత్తు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా ప్రమాదం జరిగిన వెంటనే వైద్యం కోసం కుటుంబ సభ్యులు బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతు నికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ యజమాని మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. మానవతాదృక్పథంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకో వాలని పలువురు కోరుతున్నారు.

స్థలం విషయమై ఘర్షణ

ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నూరు, జూలై 15 : మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో ఓ స్థలం విషయమై జరిగిన ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేర కు.. ఉప్పరపల్లెకు చెందిన చెన్నయ్యగారి సుబ్బరాయుడుకు తన సమీప బంధువులకు ఓస్థలం విషయంలో వివాదం ఉంది. ఈ క్రమంలో సోమవా రం ఇదే విషయమై వాగ్వివాదం జరిగి గొడవకు దారితీసింది. దీంతో సుబ్బరాయుడుపై అతని బంధువులు దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా రిమ్స్‌కు తరలించి.. పోలీసులు కేసు నమోదు చేశారు. గొడవ జరిగిన ఉప్పరపల్లె గ్రామాన్ని స్థానిక సీఐ నారాయణయాదవ్ పరిశీలించారు. అక్కడి వారితో మాట్లాడి అనవసరంగా గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

కోదండరాముని స్థలంపై అక్రమార్కుల కన్ను

- రూ.50 లక్షల విలువైన స్థలం కబ్జా యత్నం



కోదండరాముడి కాలనీలో ఆక్రమించుకోవాలని చూస్తున్న ఖాళీ స్థలం

ఒంటిమిట్ట, జూలై 15 : కోదండరాముడి కల్యాణవేదిక సమీపంలో ఉన్న కాలనీలో ఖాళీగా ఉన్న 10 సెంట్ల స్థలంపై అక్రమార్కుల కన్ను పడింది. 2015లో కోదండరామాలయాన్ని రాష్ట్ర ఆలయంగా ప్రభుత్వం గుర్తించడంతో ఆలయం చుట్టుపక్కల ఉన్న ఇళ్లను ఖాళీ చేయించి వారికి కల్యాణవేదిక ప్రాంతంలో ఇళ్లను కేటాయించి వారిని అక్కడికి తరలించారు. ఆ కాలనీలో ఖాళీగా ఉన్న 10 సెంట్ల స్థలంపై ఇటీవల అక్రమార్కుల కన్ను పడింది. అక్కడ ప్రస్తుతం సెంటు 5 లక్షల రూపాయలు ఉంది. దీంతో 10 సెంట్ల విలువ 50 లక్షల వరకు ఉంటుంది. కాలనీలో ఇళ్లకు కేటాయించగా మిగిలిన ఆ 10 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం అలాగే ఉంచారు. అయితే సంవత్సరాల తరబడి ఆ స్థలం గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికంగా ఉంటున్న ఓ వ్యక్తి ఆ స్థలాన్ని వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ చెందిన ఓ వ్యక్తి ఆ స్థలం నాదేనని, అధికారులు నాకు కేటాయించారని అక్కడికి రావడంతో అక్కడ ఉన్న వ్యక్తి ఈ స్థలం నాదేనని అడ్డుకున్నాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనిపై టీటీడీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలిసింది. ఏది ఏమైనా కోదండరాముని స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూడడం పట్ల రామభక్తులతో పాటు మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. కోదండరాముడి ఆస్తులు కాపాడి అన్యాక్రాంతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భువనగిరి లక్ష్మీనరసింహస్వామికి చందన అలంకారం

రాజంపేట, జూలై 19: మండలంలోని భువన గిరిపల్లె లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారు చందన అలంకా రంలో దర్శనమిచ్చారు. స్వాతి నక్షత్రం సంద ర్భంగా వేదపండితులు చందనంతో స్వామివారి ని అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నందలూరు, జూలై 15 : ప్రభుత్వ జూనియర్ కళా శాలలో గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతు న్నట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఎంఎస్సీ మ్యాథ్స్ పూర్తి చేసిన అభ్యర్థులు కళాశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

తాగునీరు, రోడ్లు అభివృద్ధిపై మంత్రికి వినతి

సంబేపల్లె, జూలై 15: మండలంలో తాగునీటి సమస్య పరిష్కారం, రోడ్ల అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సోమవారం చర్చించినట్లు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లు నడిపిరెడ్డి తెలిపారు. తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని , అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లపై చర్చించినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నూరెకరాల రంగారెడ్డి, రౌతుకుంట ఖాదర్ బాషా, రెడ్డిమల్లుభాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, నాగార్జునరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి: జేసీ



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రాయచోటి కలెక్టరేట్, జూలై 15: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీల ను శ్రద్ధతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంత రం మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వారు తెలిపారు. అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి గా పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధి కారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ ఓ సత్యనారాయణ, ఎస్‌డీసీ రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను కుష్ఠు వ్యాధి రహితంగా మార్చాలి

అన్నమయ్య జిల్లాను కుష్ఠువ్యాధి రహితంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ వైద్యశాఖ అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కు ష్ఠువ్యాధిపై జిల్లా స్థాయి సమన్వయ సమావే శం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకు నిర్వహించే ఇంటింటి సర్వేలో సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, ఆరోగ్య కార్య కర్త వద్ద ఎన్‌డీటీ మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. సిబ్బంది కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపును పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ కొండయ్య మాట్లా డుతూ.. జిల్లాలో ఈ వ్యాధి బాధితులను గుర్తించేందుకు 1237 మంది టీంలుగా ఎర్పడి ఇంటింటి సర్వే నిర్వహిస్తు ప్రతి ఒక్కరికి వ్యాధి లక్షణాలు పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లను, కరపత్రాలను జాయింట్ కలెక్టర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ సత్య నారా యణ, అదనపు డీఎంహెచ్‌ఓ శైలజా, విషు వర్ధన్‌రెడ్డి, రవికుమార్,తదితరులు పా ల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లను ఏరివేయాలి



మాట్లాడుతున్న పోతుగుంట రమేష్‌నాయుడు

రాజంపేట, జూలై 15: ఎర్రచందనం స్మగ్లర్లు ఎంత టివారైనా, ఏ పార్టీలో దాగి ఉన్నా ఏరివేసేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు డిమాం డ్ చేశారు. రాజంపేట బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో విచ్చల విడిగా ఎర్ర చంద నం అక్రమ రవాణా జరిగిందని, ఆ ఐదేళ్లలో అడవిని దోపిడీ చేసిన వారందరిపైన సీబీడీ ద్వారా సమగ్ర విచారణ చేయించాలన్నారు. స్మగ్లర్లు అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బయటి ప్రాంతాల్లో భూములు కొనడమే గాకుం డా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పూర్తి సహకారం అందించి తమకు సహకరిం చేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆ రోపిం చారు. పోలీసులు ఏ ప్రభుత్వం వస్తే వా రికి అనుకూలంగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్ప డింది. కాబట్టి బడా పుష్పాలు, బడా స్మగ్ల ర్లు రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులతో సత్సంబంధాలు పెట్టుకుని ఎర్రచందనం అక్రమ రవాణా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టుపోగుల ఆదినారాయణ, జీకే నాగ రాజు, రమణ, పెనుగొండ రమణ, పి.సూర్య చంద్ర, పి.శ్రీనివాసులు, చిన్నయ్య ఎత్తిపాటి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జితో ఇబ్బంది లేకుండా చూడాలి



రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్థులు

ఓబులవారిపల్లె, జూలై 15 : మండల కేంద్రం సమీపంలోని పున్నాటివారి పల్లె వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో గ్రామానికి ఇబ్బం దులు ఏర్పడతాయని గ్రామస్థులు రైల్వే అధికారులకు తెలియజేశారు. అండర్‌బ్రిడ్జికి అనుసంధానంగా ఏర్పా టు చేసే మరో బ్రిడ్జి వల్ల గ్రామానికి దారి సమస్యతోపాటు, డ్రైనేజీ సమస్య కూడా ఉత్పన్నం అవుతుందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా పనులు అడ్డుకుం టామని గ్రామస్థులు హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తా మని రైల్వే అధికారులుహామీ ఇవ్వడంతో వార శాంతించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పున్నాటి వాసుదేవరెడ్డి, పున్నాటి ఈశ్వర్‌రెడ్డి, టంగుటూ రు రాజశేఖర్‌రెడ్డి, ఓబిలి భూపతిగారి రవీంద్రారెడ్డి, నందలూరు సుబ్బారెడ్డి, సుబ్రమ ణ్యంరెడ్డి, పుల్లారెడ్డి, టి.శివారెడ్డి, కోవూరు రామయ్య, మునిరెడ్డి, ఓబిలి సుబ్బారెడ్డి, పి.క్రిష్టారెడ్డి, నాగిరెడ్డి, జి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

'లేబర్ ఇన్సూరెన్స్'ను సద్వినియోగం చేసుకోండి

రామాపురం, జూలై 15: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేశ్‌రెడ్డి అన్నారు. రామాపురం మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ ఉద్యోగులు తప్ప, 18 నుంచి 55 ఏళ్ల లోపు కూలీలందరూ అర్హులే అన్నారు. 110 రూపాయలు చెల్లిస్తే ఐదేళ్ల వరకు చెల్లించాల్సిన పని లేదన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తర్వాత పాలసీదారుడు ప్రమాదవశాత్తు 50 శాతం వికలాంగుడిగా మారితే 2.50 లక్షలు, వందశాతం వికలాంగుడైతే ఐదు లక్షలు పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. పాలసీదారుడు సహజ మరణం పొందితే 1.30 లక్షల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షలు ఇన్సూరెన్స్ వస్తుం దన్నారు. వివరాలకు మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్, లేబర్ ఆఫీసర్‌ను సంప్రదించాలని కోరారు.

వృత్తి నైపుణ్యం ఉంటే ఉపాధికి కరువు లేదు



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సీపీవో సుదర్శన్‌రెడ్డి

రైల్వేకోడూరు, జూలై 15: వృత్తిలో నైపుణ్యం సాధిస్తే ఉపాధికి కరువు ఉండదని ఏపీఎండీసీ సీపీవో సుద ర్శన్‌రెడ్డి తెలిపారు. సోమ వారం రైల్వేకోడూరు పట్టణంలోని గిరిజా లేన్‌లో ఉన్న గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపు ణ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలోని ప్రతిభ గుర్తించి అవసరమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం పని చేస్తుందన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎండీసీ ఫౌండేషన్ సీఎస్‌ఆర్ ప్రాజెక్టు అధికారి సగినాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపీఎండీసీ ఫౌండే షన్ ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తా మన్నారు. యువతకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారథి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో యువతీ, యువకులకు ఉపయోపడే శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు పాలెంకోట పద్మావతి, హారిక, పవిత్ర, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దవటం, జూలై 15 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల తోటల సాగుకు మండలంలో ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వర్‌రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ఐదెకరాల లోపు భూమి గల రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పథకం కిందమామిడి, జామ, చీనీ, నిమ్మ, సపోటా, మునగ తోటలు సాగు చేసుకోవచ్చన్నారు. మొక్కలు కావాల్సిన రైతులు జాబ్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్కు, 1బి అడంగల్, బ్యాంకు పాస్ బుక్కు, సన్న, చిన్నకారు రైతు సర్టిఫికెట్లతో సిద్దవటం ఉపాధి పథకం కార్యాలయానికి రావాలన్నారు.

పేదల భూములను ఆక్రమించిన వారిని అరెస్టు చేయాలి

రాయచోటిటౌన్, జూలై15: మండల పరిధిలోని యండపల్లె పంచాయతీలో పేదల భూములను ఆక్రమించిన పాపిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. సోమవారం వారు రాయచోటి పట్టణంలోని ఏఐఎఫ్‌బీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మదన్ మోహన్‌రెడ్డి వైసీపీలో ఉన్నప్పుడు యాస్మిన్, మనోహర్, ఈశ్వరయ్య, నారాయణ, చలపతి తదితరులకు చెందిన భూములు కబ్జా చేయడంతోపాటు బెదిరింపులకు పాల్పడ్డాడని, ప్రస్తుతం టీడీపీలో చేరి దౌర్జన్యానికి దిగుతున్నాడని ఆరోపించారు. పేదలు కోర్టుకు వెళ్లి భూములను కాపాడుకోవాలని ప్రయత్నించినా, తనకు రాజకీయ పలుకుబడి ఉందని, రెవెన్యూ అధికారులు తెలుసునని చెబుతున్నాడన్నారు. తక్షణమే పోలీసు అధికారులు స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ, ఆర్ఎస్పీ రాయచోటి పట్టణ నాయకులు సుబ్రమణ్యం, భాస్కర్, ఖాదర్‌బాషా, సికింధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

నందలూరు, జూలై 15 : మహిళలకు ఆదర్శం దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ అని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, నాగిరెడ్డిపల్లె పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ కార్యదర్శి సయ్యద్ అమీర్ అన్నారు. సోమవారం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ జయంతిని పురస్కరించుకుని అరవపల్లె రోడ్లు భవనాల అతిథి గృహం సమీపంలో దుర్గాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవ అక్రమ రవాణా నివారణ, మహిళల విద్యాభివృద్ధికి జాతీయ స్థాయిలో ఆమె చేసిన కృషి గొప్పదన్నారు. తెలుగు వీర మహిళగా ఆమె చరిత్ర పుటల్లో నిలిచి పోయారని, ప్రతి మహిళ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోడపోతుల రాము, షేక్ మౌలా, దండు నాగేశ్వర రావు, తుమ్మిడి శివశంకర్, వార్డు సభ్యులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

పుల్లంపేట, జూలై 15: పుల్లంపేటలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న చెత్త సంపద కేంద్రంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా షెడ్‌లో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను, కంపచెట్లను పంచాయతీ కార్మికులు తొలగిం చారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశాలివ్వడంతో మరమ్మతులు కూడా చేస్తున్నారు. పంచాయతి నుండి సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రానికి తరలించి వీటి ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయాన్ని చేకూర్చడం ఉద్దేశమని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

వాకర్స్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

నందలూరు, జూలై 15 : మండలంలో వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ప్రతినిధులు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బచ్చు జయభాస్కర్‌రావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక వాకర్స్ క్లబ్ ప్రతినిధులకు అయన ఐడీ కార్డులు, అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాకర్స్‌క్లబ్ సేవలను గుర్తించి విశాఖ పట్టణం బ్రాంచ్‌వారు అవార్డులను ప్రధానం చేయడం సంతోషకరమన్నారు. . వాకింగ్ తో ఎన్నో లాభాలు సమకూరుతాయని, మానసిక ఉత్సాహంతో పాటు శరీర దృఢత్వం ఏర్పడి అనారోగ్యాలు దరికి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ మన్యం రామ్మోహన్, కుర్రా మణియాదవ్, ఉప్పుశెట్టి సుధీర్, మోడపోతుల రాము, శ్యామనబోయిన గురుప్రసాద్, గంధం గంగాధర్, గుండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఉచితంగా ఇవ్వాలి

రాయచోటి (కలెక్టరేట్) జూలై 15 : జిల్లాలోని రాజంపేట ప్రాంతంలో ఇసుక అందు బాటులో లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ భవన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర అన్నారు. ఈ విషయంపై సోమవారం కలెక్టర్ కార్యాలయం దగ్గర కార్మికులతో కలసి ధార్నా నిర్వహించి, అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా రాజం పేటకు ఇసుక సరఫరా నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తారని అశపడ్డ కార్మికులకు నిరాశ ఎదురైందన్నారు. సిద్దవటం నుంచి ఇసుకను తెచ్చి దాదాపు 8 వేలకు అమ్ముతున్నా రని, నెల రోజులుగా అది కూడా దొరకడం లేదని వారు తెలిపారు. సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఎంఎస్ రాయుడు, కేశవ, నరసింహులు, చంద్రశేఖర్‌రెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

19న చిన్నమండెం మండల సర్వసభ్య సమావేశం

చిన్నమండెం, జూలై 15: ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సభా భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుల, మండల స్థాయి అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

దళితుడిపై దాడి కేసులో డీఎస్పీ విచారణ



గాయపడ్డ ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న ఎస్సీసెల్ నాయకులు

ఒంటిమిట్ట, జూలై 15 : మండల పరిధిలోని పెన్నపేరూరు గ్రామంలో నూనెతో దాడి చేసిన ఘటనపై డీ ఎస్పీ సుధాకర్ విచారణ చేశారు. సో మవారం గ్రామాన్ని సందర్శించి ఘ టన జరిగిన ప్రాంతంలో చుట్టుపక్క ల వారిని విచారణ చేశారు. ఘటన కు కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేస్తా మని, సీన్ ఆఫ్ ఎవిడెన్స్ సేకరించా మని, ఇటువంటి సంఘటన జరగ డం దురదృష్టకరమని అన్నారు. నివేదికను ఎస్పీకి అందజేస్తామని పోలీసులు తెలిపారు. సీఐ పురుషోత్తమరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శించిన ఎస్సీ సెల్ నాయకులు

రాజంపేట టౌన్ : అగ్రవర్ణాల చేతిలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌ను రాజంపేట, ఒంటిమిట్ట టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు శివ, శివశంకర్, సిద్దవటం ఎస్సీసెల్ నాయకులు హరి, ప్రధాన కార్యదర్శి నాగమునెయ్య తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్‌పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తాము త్వరలో హోం మంత్రిని కలిసి, ప్రభాకర్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

దళిత విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యమా..

లక్కిరెడ్డిపల్లె, జూలై 15: తాగునీరు లేకపోవడంతో కొన్నేళ్లుగా అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని, దళితవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె లో అంబేడ్కర్ బాలికల గురుకల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. హాస్టల్‌లో సరైన వసతులు లేవని, రాత్రి వేళ ఉపాధ్యాయులు క్వార్టర్స్‌లో ఉండరని, స్టడీ అవర్‌లో ఒక్క మేడం మాత్రమే ఉంటుందని విద్యార్థులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ విజయతో మాట్లాడినట్లు తెలిపారు. దళితవేదిక మండల అధ్యక్షుడు నాగశేష మండల కన్వీనర్ బిరుదు ప్రసాదు, కో కన్వీనర్ గంపల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

రాయచోటి (కలెక్టరేట్)జూలై 14: నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై సోమవారం కలెక్టరేట్‌లో ఆందోళన చేశారు. 'తల్లికి వందనం' రావాలంటే 75 శాతం హాజరు అవసరం కాగా, పలు పాఠశాలల్లో నేటికీ విద్యార్థుల హాజరు నమోదు చేయడంలేదన్నారు. ఈ విషయంపై జేసీకి వినతి పత్రం ఇవ్వడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్, నాగార్జున, భానుప్రసాద్, శ్రీనాథ్ ,వెంకటేష్ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ సమస్యలను గుర్తించండి

పెనగలూరు, జూలై 15 : మండలంలో వ్యవసాయ, ఆరోగ్య ఇతర సీజనల్ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని పెనగలూరు మండల ఉప ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ సభా భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి ముందుగా మండల అజెండాను చదివి వినిపించి శాఖలవారీగా అధికారులు సాధించిన తరగతిని తెలపాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని సభ్యులకు వినిపించారు. కట్టావారిపల్లె ఎంపీటీసీ సభ్యుడు కస్తూరి శ్రీనివాసులునాయుడు మాట్లాడు తూ కట్టావారిపల్లెలో తాగునీరు, రోడ్లు, వీధి లైట్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.జడ్పీటీసీ సభ్యుడు యాపీ సుబ్బరాయుడు, వైస్ ఎంపీపీ-2 బి.రోశయ్య, ఏవో పద్మభూషణ్ రెడ్డి, డీటీ మురళీకృష్ణ, ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి, సూపర్ వైజర్లు విజయ్‌కుమారి, విశాలాక్షి, హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ హరిప్రసాద్, పీఆర్ఏఈ గంగులయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గిరి ధర్, ఎంఈవోలు గిరి వరదయ్య, టి.నాగసుబ్బరాయుడు, ఏపీవో మురళి, ఐకేపీ ఏసీ, ఏపీఎం నిరంజన్‌కుమార్, సీసీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

రైల్వేకోడూరు, జూలై 15: ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు రైల్వేకోడూరు తహసీల్దార్ శివరాముడు తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు తహసీల్దార్ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్య లను తామే పరిష్కరిస్తామన్నారు. ఇతర శాఖలకు సంబంధిం చినవి మాత్రం ఆయా శాఖలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షణీయం

రాయచోటిటౌన్, జూలై 15: యువతకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివసాయి టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివసాయి కృష్ణ డైరెక్టర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

రైల్వేకోడూరు, జూలై 15: పట్టణం లోని సాయి డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరై ఉద్యోగాలు సంపాదించాలన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చిట్వేలి, జూలై 15 : మండల పరిధిలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం చిట్వేలి సింగన మల వీధికి చెందిన కంచర్ల సుధాకర్‌రెడ్డి, శ్రీమతి కమల మ్మ కుమారుడు సుధీర్‌రెడ్డి రూ. 20,116, గుడ్లవారి పల్లెకు చెందిన గోపిశెట్టి సు బ్బరామయ్య శ్రీమతి నాగమణి అమ్మ, కుమార్తె శ్రీవిద్య, కుమా రుడు జగదీష్‌రాయల్ రూ. 10,116 విరాళం అందజేశారు. ఆల య ధర్మకర్త కట్టా రామ్మోహన్‌కు ఈ నగదును అందజేశారు.

మొహర్రం ప్రశాంతంగా నిర్వహించాలి

చిన్నమండెం, జూలై 15: ప్రశాంత వాతావరణంలో మొహర్రం జరుపుకోవాలని రాయచోటి రూరల్ ఇన్‌చార్జి సీఐ భాస్కర్, ఎస్ఐ రమేష్‌బాబు, మొహర్రం కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు. 16న బాసికం, 17న గంధపు పీరు మెరవణి సందర్భంగా పీర్ల మకాన్ వద్ద బందోబస్తు పీర్ల పండుగ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించి, నియమ నిబంధనలను వివరించారు. పోలీసులకు సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో మొహర్రం జరుపుకోవాలని సూచించారు.

పాడి రైతులను ఆదుకోవాలి

రాయచోటిటౌన్, జూలై 15: పాల డైరీల యాజమాన్యాలు, అందులో పనిచేసే సిబ్బంది మోసాలతో తీవ్రంగా నష్టపోతున్న పాడి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) లిబ రేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా నాయకుడు మావులూరి విశ్వ నాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ధరలకనుగుణంగా పాల రేట్లు మాత్రం పెరగడం లేదని, డైరీ నిర్వాహకులు వారానికి ఒకసారి ధరలు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అనుకూలంగా బస్సులు నడపండి

రాయచోటిటౌన్, జూలై 15: పీలేరు నుంచి సుండుపల్లె, సాని పాయి మీదుగా బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని సోమ వారం అన్నమయ్య జిల్లా రీజినల్ మేనేజర్ రాముకు జనసేన పార్టీ నేతలు విన్నవించారు. రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ నాయకులు రామాశ్రీనివాస్, రైతుమిత్ర సేవా సంఘం అ ధ్యక్షుడు సుబ్బరామరాజు, రాయచోటి జనసేన అధ్యక్షుడు మస్తా న్, టీడీపీ మైనార్టీ వింగ్ నాయకుడు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలను ఆవిష్కరించారు.

గంగమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

లక్కిరెడ్డిపల్లె, జూలై 15: మండలంలోని అనంతపురం గంగమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ.2,83,655 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ మారుతి ప్రసాదుయాదవ్ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్దన ఆధ్వర్యంలో సోమవారం ఆలయ హుండీలోని కానుకలు లెక్కించారు. ఈ మొత్తం నాలుగు వారాలకు సంబంధించినదని ఆయన తెలిపారు.

మొక్కల పెంపకం మనందరి బాధ్యత

సుండుపల్లె, జూలై15: మొక్కల పెంపకం మనందరి బాధ్యత అని రాజంపేట టీడీపీ ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని ఉపాధ్యాయులు అయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, ఎస్ఐ ఎస్‌కే హుస్సేన్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లునాయుడు, టీడీపీ నేతలు రెడ్డెప్ప, శివకుమార్‌నాయుడు, జనసేన నాయకులు రెడ్డిరాణి, రామాశ్రీనివాసులు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామజగదీశ్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణం కేటాయింపులో నిబంధనలు పాటించాలి

వీరబల్లి, జూలై 15: మండలంలోని గుర్రప్పగారిపల్లె చౌక దుకాణం-5 డీలరు నియామ కంలో అధికారులు నిబంధనలు పాటించాలని స్థానికులు ఆర్డీవోకు, తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ చౌకదుకాణాన్ని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిర్వహించేవారన్నారు. ప్రస్తుతం డ్వాక్రా సభ్యులకు ఇవ్వవచ్చునని తెలపడంతో ఆ గ్రామానికి చెందిన పలువురు పోటీ పడుతున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు ఇవ్వాలని కోరారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

చిట్వేలి, జూలై 15 : చిట్వేలి మండలం నగిరిపాడు పంచాయతి పెద్దూరు ఎస్టీ కాలనీకి చెందిన శివనాగులు అనే మహిళకు సోమవారం పురుటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందజేశారు. 108 సిబ్బంది ఈఎంటీ వీరాంజ నేయులు, పైలట్ కాకి శ్రీను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో ప్రసవం చేసి తల్లీ బిడ్డను కాపాడారు. అనంతరం చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులను ఇంటికి చేర్చారు. నైపుణ్యం ప్రదర్శించిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

కంచెకు కరెంటు సరఫరా

విద్యుదాఘాతంతో వివాహిత మృతి ● మామిడి తోట యజమాని నిర్లక్ష్యంతోనే ప్రమాదమని ఆందోళన ● కేసు నమోదు చేసిన పోలీసులు


మృతి చెందిన ఆసీఫా


మృతి చెందిన శునకం, వానరం - రాతికూసానికి అమర్చిన స్టార్టర్



వి.కోట, జూలై 15: వి.కోట మండలం యాలకల్లు పంచాయతీ కపట్లబండ గ్రామంలో మామిడి తోట కంచెకు కరెంటు సరఫరా అయింది. తద్వారా విద్యుదాఘాతానికి గురై అహమద్‌జాన్ భార్య ఆసీఫా (32) మృతి చెందారు. కంచె ముందు ఇంట్లో నివాసం ఉంటున్న ఆసీఫా.. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో స్నానాల గదికి వెళ్లే క్రమంలో కంచెకు తగిలారు. అక్కడికక్కడే కుప్పకూలారు. విద్యుత్తు షాక్ అయి ఉంటుందని కుటుంబీకులు అనుమానించారు. వెంటనే రెస్కో వారికి సమాచారమిచ్చి సరఫరా నిలిపివేయాలని కోరారు. అప్పటికే మామిడి తోటకు ఇరు వైపులా రెండు చోట్ల కంచెకు తగిలి రెండు శునకాలు, మరో చోట ఓ వానరం మృతి చెందాయి. తోటలోని బోరు మోటారుకు చెందిన స్టార్టర్‌ను కంచెకు ఉన్న రాతి స్తంభానికి అమర్చారు. మిగిలిన వైరును మరో రాతి కూసానికి చుట్టారు. అందులోని వైరు ముళ్లకు తగిలి ఓ చోట కట్‌అయింది. అక్కడ్నుంచే తోటలోని కంచెకు విద్యుత్ సరఫరా అయి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న రెస్కో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సరఫరా ఆపారు. ప్రమాదానికి గల కారణాలపై పరిశీలించారు. మామిడి తోట యజమానే కంచెకు విద్యుత్ సరఫరా ఇచ్చి మహిళ మృతికి కారకుడయ్యాడని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. సీఐ లింగప్ప, ఎస్‌ఐ బాబు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించేందుకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దీంతో కాసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు బాధ్యులను శిక్షించి.. న్యాయం చేస్తామని పోలీసులు, స్థానిక నేతలు, గ్రామ పెద్దలు నచ్చజెప్పడంతో వారు వెనక్కితగ్గారు. మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లింగప్ప తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగిందా..? లేక కావాలనే విద్యుత్ సరఫరా ఇచ్చారా..? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

పదెకరాల భూమి ఆక్రమించారు

కలెక్టర్‌కు గంటావారిపల్లె వాసుల ఫిర్యాదు


అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ శ్రీనివాసులు

చిత్తూరు, జూలై 15: కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. బాధితులనుంచి కలెక్టర్ సుమిత్‌కుమార్ వినతులు స్వీకరించారు. పరిష్కారమయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 94, పోలీసు శాఖ, జిల్లా పౌరసరఫరాలు, విద్యుత్, సర్వే అండ్ ల్యాండ్స్, జిల్లా రిజిస్ట్రార్, డీఎంఅండ్‌హెచ్‌వో, ఎస్‌ఎస్‌ఏ శాఖలకు ఒక్కోటి చొప్పున అర్జీలు వచ్చాయి.

● వెదురుకుప్పం మండలం జక్కిదొన పంచాయతీ గంటావారిపల్లెలో ఎంపీపీ(వైసీపీ) బంధువులు పదవిని అడ్డం పెట్టుకుని పది ఎకరాల భూమిని ఆక్రమించారని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 794-1 నుంచి 794-8 వరకూ ఉన్న 10.86 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు. ఇందులో అక్రమంగా ఏర్పాటుచేసిన పరిశ్రమకు అనుమతులకోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసంచేశారని,విచారణ జరిపి నిజాలను నిగ్గుతేల్చాలని కోరారు.

● వెదురుకుప్పం మండలం జక్కిదొన పంచాయతీ గంటావారిపల్లెలో కాలిబాటను భూస్వాములు ఆక్రమించారని అదే గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు. తమ అనుభవంలో ఉన్న భూముల పక్కన బండిదారి ఉందని, దీనికి ప్రభుత్వ రికార్డులు కూడా ఉన్నాయని తెలిపారు. దారి ఆక్రమణపై మండలాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

పోలీసు శాఖకు 37 ఫిర్యాదులు

పాత డీపీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 37 వినతులు వచ్చినట్లు ఎస్పీ మణికంఠ తెలిపారు. ఇందులో భూ తగాదాలు 16, డబ్బు తగాదాలు 9, ఆస్తి తగాదాలు 5, వేధింపులు 4, కుటుంబ తగాదాల కింద 3 ఉన్నాయని వెల్లడించారు. ఏఎస్పీ అరీఫుల్లా, దిశా డీఎస్పీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేద్దాం : కలెక్టర్


సమావేశంలో ఎస్పీతో కలిసి సమీక్షిస్తున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 15: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేద్దామని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో జరిగిన జిల్లా రోడ్డుభద్రతా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 379 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 170 మంది మృత్యువాత పడ్డారన్నారు. జాతీయ రహదారిలోనే ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాల ప్రాంతాలను 26 డెత్ స్పాట్ జోన్లుగా గుర్తించామని చెప్పారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ రహదారుల అధికారులు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్ వెంట ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు అవసరమైన రక్తాన్ని అందించేందుకు రక్తాన్ని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. దీంతో పాటు ఆ కేంద్రాల్లో రాత్రివేళల్లో అత్యవసర చికిత్సల నిమిత్తం డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో ప్రభావతిని ఆదేశించారు. ఏరియా ఆస్పత్రుల్లో, చిత్తూరులోని జిల్లా ఆస్పత్రిలో ఇందుకోసం అవసరమైన పడకలు, అందుబాటులో మందులు ఉంచాలని ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్‌ను సూచించారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారికి సంబంధించిన ధ్రువపత్రాలు, క్లెయిమ్‌ల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు సత్వరం స్పందించి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ బాధ్యతతో రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఎస్పీ మణికంఠ సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు గారాబంగా పెంచడంతో పాటు వారు అడిగిన వెంటనే వాహనాలను కొనిస్తున్నారన్నారు. పిల్లలు అతివేగంగా వీటిని నడపడం వల్ల ప్రమాదాలకు గురై.. ఒక్కోసారి మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) అరీఫుల్లా, డీటీసీ నిరంజన్ రెడ్డి, ఎన్‌హెచ్ పీడీ కార్తిక్ రెడ్డి, పీఆర్ ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్&బీ ఎస్‌ఈ ఉమా మహేశ్వర్ రెడ్డి, డీపీవో లక్ష్మి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాథ్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కృతజ్ఞతా యాత్ర



తిరుమల, ఆంధ్రజ్యోతి : రాజధాని అమరావతిని నిలబెట్టే నాయకుడిని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని అమరావతి రైతులు సంతోషం వ్యక్తం చేశారు.అమరావతికి చెందిన పలువురు రైతులు 'కృతజ్ఞత పాదయాత్ర' పేరుతో తిరుమలకు చేరుకుని సోమవారం సాయంత్రం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ సుధాకర్ తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిని కాపాడుకుందాం-రాష్ట్రాన్ని పరిరక్షించుకుందామనే లక్ష్యంతో 1,631 రోజుల పాటు ఉద్యమం చేశామన్నారు. అయితే గత పాలకులు తమపై దౌర్జన్యాలు చేశారన్నారు. ఈ క్రమంలో న్యాయస్థానం టూ దేవస్థానం పేరుతో చేసిన పాదయాత్రను కూడా వైసీపీ నాయకులు అడుగడుగునా అడ్డుకున్నారని వాపోయారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రజల సహకారంతో రాజధానికి, రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.అమరావతిని రక్షించడంతో పాటు రాష్ట్ర ప్రజలను కష్టాల నుంచి బయటకు తీసుకురావాలని స్వామిని గతంలో కోరుకున్నామన్నారు. శ్రీవారి, ప్రజల ఆశీస్సులతో రావణకాష్టంగా ఉన్న రాష్ట్రం ఎన్నికల తరువాత రామరాజ్యంగా మారిందన్నారు. ఈ క్రమంలో కృతజ్ఞత పాదయాత్ర పేరుతో 21 రోజుల పాదయాత్ర చేసి స్వామిని దర్శించుకున్నామన్నారు. పాలకులకు పూర్తి శక్తిసామర్థ్యాలు ఇచ్చి, అమరావతితో పాటు ఏపీని అభివృద్ధి చేసేలా ఆశీర్వదించామని కోరుకున్నామన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి ముఠా!

పుంగనూరు, జూలై 15: పుంగనూరు పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా, విక్రయాలు చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. యువత, విద్యార్థులను మత్తుకు బానిసలను చేసి డెర్ డెలివరీ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నా గతంలో పోలీసు అధికారులు పట్టించుకోలేదు. దీంతో విచ్చలవిడిగా గంజాయి దొరికేది. కొంతమంది గతంలో వైసీపీ అనుచరులుగా ఉండటంతో పోలీసులు తెలిసినా పట్టించుకోకుండా ఉండిపోయారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం.. హోంశాఖ మంత్రి అనిత గంజాయి అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతో ఎస్పీ మణికంఠ, పలమనేరు డీఎస్పీ విష్ణురఘువీర్ ఆదేశాలతో పోలీసులు గంజాయిపై ప్రత్యేక దృష్టిపెట్టి ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. త్వరలోనే నిందితులను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిసింది.

ముడిసరుకుల నాణ్యత పరిశోధనకు తిరుమలలో ప్రత్యేక లేబొరేటరీ

తిరుమల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): భక్తులకు టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదాల ముడి సరుకులు మరింత నాణ్యతతో కొనుగోలు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా) వారి సహకారం తీసుకోవాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. అలాగే వారి సహకారంతో తిరుమలలో అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో సోమవారం ఆయన ఎఫ్ఎస్ఎస్ఏఐ, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ.. ఆహార పదార్థాల్లో వినియోగించే ముడి సరుకులను టెండర్ల ద్వారా టీటీడీ కొనుగోలు చేస్తోందన్నారు. వీటి నాణ్యతను పెంచేందుకు అత్యాధునికమైన పరిశోధన కేంద్రాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు అందిస్తున్న జల ప్రసాదం నాణ్యత, వంటశాలలను ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ముడిసరుకుల కొనుగోలుకు సంబంధించి ఎస్ఓపీని తయారు చేయాలని జేఈవోను కోరారు. అన్నప్రసాద భవనంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని జేఈవోను ఆదేశించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమలవర్ధన్‌రావు ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యత పెంచడానికి అవసరమైన సూచనలను ఈవోకు వివరించారు. జేఈవో గౌతమి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అండ్ ఫాస్ట్ ట్రాక్ నోడల్ అధికారి రవీంద్రారెడ్డి, ఎఫ్ఎస్ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, టీటీడీ సీఈవో నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎడతెరపిలేని వర్షం

రెండు రోజులుగా చిరుజల్లులు



చిత్తూరు కలెక్టరేట్, జూలై 15: జిల్లాలో రెండు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు చిరుజల్లులు పడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా సోమవారం 1.6 మి.మీ సరాసరి వర్షం కురిసింది. చిత్తూరు నగరంలో పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. ఈ వర్షం రైతాంగానికి ఎంతోమేలు చేస్తుందని వ్యవసాయదారులు అభిప్రాయపడుతున్నారు. గడచిన 24 గంటల్లో 21 మండలాల్లో వర్షం కురిసింది. నింద్రలో 8.2మి.మీ, పెనుమూరు 5.0, చౌడేపల్లి 4.2, రొంపిచెర్ల 3.2, గుడిపాల 3.0, పూతలపట్టు 2.8, కార్వేటినగరం 2.6, తవణంపల్లె 2.6, నగరి 2.4, విజయపురం 2.2, పులిచెర్ల 2.0, గంగాధరనెల్లూరు 2.0, చిత్తూరు అర్బన్ 1.8, గంగవరం 1.4, పలమనేరు 1.4, యాదమరి 1.4, చిత్తూరు రూరల్ 1.4, సదుం 1.2, వెదురుకుప్పం 1.2, పాలసముద్రం 1.2, ఐరాల 0.8 మి.మీ వర్షం కురిసింది. జూలై నెల సగటు వర్షపాతం 103.9 మి.మీ కాగా సోమవారం వరకు 75.8 మి.మీ నమోదైంది. ఇప్పటికే 26 మండలాల్లో 20శాతానికి మించి, ఐదు మండలాల్లో సాధారణ వర్షం, శాంతిపురంలో సాధారణానికి కంటే తక్కువ నమోదైంది.

అమ్మో.. చిరుత!


పలమనేరు మండలం ఎర్రపెంట గ్రామ పొలిమేరల్లో చిరుత దాడిలో చనిపోయిన లేగదూడ

పలమనేరు, జూలై 15: పలమనేరు మండలంలోని అటవీ సరిహద్దు గ్రామాల్లో చిరుతలు సంచరిస్తున్నట్లు వస్తున్న వార్తలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. వారం రోజుల వ్యవధిలో నలగాంపల్లి, ఎర్రపెంట గ్రామాల వద్ద పొలాల్లోని ఒక ఆవు, దూడను చంపేయడంతో రైతులు భయపడుతున్నారు. ఈనెల 7 వతేది రాత్రి నలగాంపల్లి సమీపంలోని ఒక రైతు పొలం వద్ద కట్టిఉన్న ఆవును చంపి కాలి జబ్బను పూర్తిగా చిరుత తినేసింది. ఈనెల 14వతేది రాత్రి ఎర్రపెంట గ్రామ సమీపంలో గోవిందరాజులు పొలం వద్ద ఉన్న లేగదూడను చిరుత చంపి తినేసిందని రైతులు తెలిపారు. అటవీ సమీప పొలాల్లో పంటలు, మామిడి, అరటి తోటలను మూడు దశాబ్దాలుగా ఏనుగులు తొక్కి నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో చాలా మంది గడ్డిపండించుకొని పాడి పశుపోషణపై జీవనం సాగిస్తున్నారు. అలాంటిది పొలాల వద్ద ఉన్న ఆవులు, దూడలకు కూడా ఇప్పుడు చిరుతలతో రక్షణ లేకుండా పోతోందని ఆవేదన చెందుతున్నారు. కాగా, ఆదివారం రాత్రి ఎర్రపెంట గ్రామం వద్ద చిరుత దాడిలో చనిపోయిన లేగదూడకు అటవీ శాఖ అధికారులు సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం దూడ కళేబరాన్ని ఖననం చేయించారు.

పశువులపై దాడి చేస్తోంది చిరుతలు కావు

అటవీ సరిహద్దుగ్రామాల వద్ద కొద్దిరోజులుగా పశువులపై దాడిచేసి చంపుతోంది చిరుతలు కావని పలమనేరు రేంజర్ శివన్న తెలిపారు. చిరుత దాడిచేసే విధానం మరోవిధంగా ఉంటుందన్నారు. అడవిలోనుంచి వచ్చిన హైనాలు ఈ దాడికి పాల్పడి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలు చిరుత వచ్చిందని ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అయినా, రాత్రివేళ తమ పశువులను భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలోని తమ ఇళ్లవద్ద పశువులకు పాకలు ఏర్పాటుచేసుకొంటే ఈ సమస్య ఉండదన్నారు.

టమోటా దొంగలు

సోమల, జూలై 15: టమోటా ధరలు అమాంతంగా పెరగాయి. 15కిలోల బాక్సు ధర సోమవారం రూ.800, రూ900కు చేరాయి. దీంతో టమోటా తోటల్లో దొంగలు పడ్డారు. రాత్రిళ్లు బాక్సులకొద్దీ కోసుకెళుతున్నారు. రెండు రోజులుగా పలు తోటల్లో దొంగ పడుతున్నారని రైతులు వాపోతున్నారు. సోమల సమీపంలోని ఊరకొండ వద్ద మార్కెట్ రాజు పొలంలో సుమారు 50 బాక్సుల మేరకు చోరీ జరిగినట్లు బాధితుడు తెలిపారు. ఈయన ఎకరా పొలాన్ని లీజుకు తీసుకుని టమోటా సాగు చేశారు. రెండు రోజులు స్వగ్రామానికి వెళ్లడంతో దుండగులు శనివారం రాత్రి టమోటాలు దొంగతనంగా కోసుకు వెళ్లారు. అలాగే చిన్న సోమల మార్గంలోని పలు తోటల్లో చోరీలు జరిగినట్లు రైతులు తెలిపారు. కొందరు రైతులు పొలాల వద్ద రాత్రి కాపు గాస్తున్నా చోరీలు జరుగుతున్నాయి.

50 ద్విచక్ర వాహనాల స్వాధీనం


నిందితుడి అరెస్టు చూపి మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

పూతలపట్టు, జూలై15: పూతలపట్టు పోలీసులు రూ.45లక్షల విలువ చేసే 50 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. నిందితుడిని అరెస్టుచేసి రిమాండుకు పంపారు. ఈ వివరాలను సోమవారం ఎస్పీ మణికంఠ మీడియాకు వెల్లడించారు. పూతలపట్టు సీఐ సుదర్శన్‌ప్రసాద్ తమ సిబ్బందితో ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రంగంపేట క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారన్నారు. ఆ సమయంలో ద్విచక్రవాహనంపై వస్తున్న యువకుడు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడన్నారు. అతడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, ద్విచక్రవాహనం గురించి విచారించారన్నారు. తాను ద్విచక్రవాహనాన్ని దొంగిలించినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు ఎస్పీ చెప్పారు. నిందితుడు నెల్లూరు జిల్లా ముదివర్తివారిపల్లెకి చెందిన ముదివర్తి సందీప్ అలియాస్ సాయి(24)గా విచారణలో తేలింది. ఇతడి నుంచి 50 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చొరవ చూపిన చిత్తూరు డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి, సీఐ సుదర్శన్ ప్రసాద్, కానిస్టేబుల్ రవి, ముక్తితోపాటు పలువురు పోలీసులకు ఎస్పీ ప్రశంసాపత్రాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


ప్రమాదస్థలంలో భానుప్రియ మృతదేహం

నారాయణవనం, జూలై15: మండల పరిధిలోని పాలమంగళం సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెం దింది. ఎస్ఐ కథనం మేరకు.... నాగలాపురం మండలం, నందనం గ్రామానికి చెందిన భానుప్రియ(24) భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై పుత్తూరు నుంచి నాగలాపురం వెళుతుండగా, పాలమంగళం వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయింది. వెనుక నుంచి వచ్చిన లారీ భానుప్రియ మీదుగా వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీటీడీ సర్వర్లు డౌన్



చంద్రగిరి, జూలై 15: చంద్రగిరి సమీపంలోని శ్రీవారిమెట్టు నడకమార్గంలో సర్వర్లు మొరాయించడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు.కాలినడక భక్తుల సౌకర్యార్థం శ్రీవారిమెట్టు ప్రారంభంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు దివ్య దర్శన టోకెన్లు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. వర్షం నేపథ్యంలో సోమవారం సర్వర్లు నిలిచిపోవడంతో టోకెన్ల జారీలో అంతరాయం ఏర్పడింది. దీంతో భక్తులు క్యూలైన్లలో తడుస్తూనే బారులు తీరాల్సి వచ్చింది. 10 గంటల తరువాత సర్వర్లు పనిచేయడంతో భక్తులకు టైం స్లాట్ టోకన్లు జారీ చేశారు.

ఇర్లపల్లె సమీపంలో ఏనుగుల మకాం

సోమల, జూలై 15: సోమల మండలం పేటూరు పంచాయతీ ఇర్లపల్లె సమీపంలో ఆదివారం రాత్రి ఏనుగులు సంచరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఏనుగుల సంచారం గుర్తించిన గ్రామస్తులు ఇళ్లకు తాళాలు వేసుకుని నిద్ర లేని రాత్రులు గడిపినట్లు చెప్పారు. కనికల చెరువు వద్ద మకాం వేసిన ఏనుగు మంద నుంచి పంటలను కాపాడు కోవడానికి నానా పాట్లు పడుతున్నామని వాపోయారు. ఈక్రమంలోనే పేటూరుకు చెందిన చిట్టి వరి నార్లును ఏనుగులు తొక్కి వేసినట్లు బాధితుడు విచారం వ్యక్తం చేశాడు. అటవీ అధికారులు ఏనుగుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి


మృతిచెందిన చైతన్య

సోమల, జూలై 15: కందూరు-నిమ్మనపల్లె మార్గం పగడాల వారిపల్లె మలుపు వద్ద సోమవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొని బీటెక్ విద్యార్థి మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె పంచాయతీ కత్తిరివారిపల్లెకు చెందిన నారాయణ కుమారుడు చైతన్య బీటెక్ పూర్తిచేశాడు. జాతర కోసం సదుం మండలంలోని పచ్చార్ల గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం ద్విచక్రవాహనంలో స్వగ్రామమైన కత్తిరివారి పల్లెకు బయలుదేరాడు. పగడాలవారిపల్లె మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. చైతన్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ మార్గంలో వెళుతున్న ప్రయాణికులు గుర్తించి సోమల పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కేజీబీవీలకు ఎన్‌సీసీ యూనిట్లు..!

చిత్తూరు (సెంట్రల్), జూలై 15: సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో కొత్తగా ఎన్‌సీసీ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి లభించింది. ఈ మేరకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాకు అందాయి. కేంద్ర రక్షణ శాఖ ఎన్‌సీసీ యూనిట్ల విస్తరణలో భాగంగా కొత్తగా మూడు లక్షల కేడెట్లకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం నూతనంగా జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు, కేజీబీవీలలో ఎన్‌సీసీ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం కల్పించింది. కేంద్ర పాఠశాల విద్యావిభాగం నుంచి రాష్ట్ర పాఠశాల విద్యలోని సమగ్రశిక్ష ప్రాజెక్టుకు సమాచారం ఇచ్చింది. కేజీబీవీల్లో ఎన్‌సీసీని ప్రోత్సహించాలనేది దీని ఉద్దేశ్యం. జిల్లాలో ఎనిమిది కేజీబీవీలు ఉండగా, డీఈవోలు, ఎస్ఎస్ ఏపీసీలు చొరవ తీసుకుని సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో పనిచేస్తున్న జీసీడీవో, ప్రిన్సిపాల్‌లు అందుబాటులోని ఎన్‌సీసీ బెటాలియన్ అధికారులను సంప్రదించి ఎన్‌సీసీ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

కువైత్ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కిశోర్ హామీ

కలికిరి, జూలై 15: వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన కువైత్ బాధితుడు ఎ.శివ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం విదేశాంగ శాఖను సంప్రదిస్తున్నట్లు తెలిపారు. తొందరలోనే శివకు విముక్తి లభిస్తుందని ఆశావహం వ్యక్తం చేశారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారు ఏజెంట్ల మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల వారిని మోసం చేస్తున్న ఏజెంట్ల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

శివ కుటుంబానికి ఎన్‌ఆర్‌ఐ సాయం


ఆర్థిక సాయమందిస్తున్న టీడీపీ ఎన్‌ఆర్‌ఐ లోకేశ్ కొణెదల

మదనపల్లె టౌన్, జూలై 15: కువైత్ ఎడారిలో దుర్భర జీవనం గడుపుతున్న వాల్మీకిపురం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కుటుంబానికి టీడీపీ ఎన్‌ఆర్‌ఐ లోకేశ్ కొణెదల ఆర్థికసాయం అందించారు. శివ నెల రోజుల క్రితం ఉపాధి కోసం కువైత్ వెళ్లగా అతడిని ఎడారిలోని నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో కోళ్ళు, పావురాలు, కుక్కల పెంపకం విధులు కేటాయించడం, అక్కడ శివ పడుతున్న బాధలను సెల్ఫీ వీడియో ద్వారా వైరల్ చేయడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించిన విషయం తెలిసిందే. శివను ఇండియాకు తీసుకురావడానికి మంత్రి లోకేశ్ ఇప్పటికే విదేశాంగశాఖ అధికారులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ ఎన్‌ఆర్‌ఐ లోకేశ్ కొణెదల మదనపల్లెకు వచ్చిన శివ భార్య శంకరమ్మ, కుమార్తెలు వెన్నెల, వనితలను విచారించి అతను క్షేమంగా తిరిగి వస్తాడని భరోసా ఇచ్చారు. దీంతో పాటు శంకరమ్మ కుటుంబానికి రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు.

బాధిత కుటుంబానికి చేయూత..



వాల్మీకిపురం, జూలై 15: బతుకుదెరువు కోసం కువైత్‌కు వెళ్లి ఎడారిలో వేధింపులకు గురైన శివ కుటుంబానికి స్థానిక టీడీపీ నాయకులు అండగా నిలిచారు. సోమవారం స్థానిక సర్పంచ్ మహిత శేషాద్రిరెడ్డి ఆధ్వర్యంలో శివ కుటుంబానికి సాయం అందించారు. బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి శివ భార్య శంకరమ్మ, పిల్లలకు ధైర్య చెప్పారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ దీనిపై విదేశాంగ శాఖతో మాట్లాడారని, ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కూడా స్పందించారని, శివను ఇండియాకు తీసుకువస్తారని వారికి మీ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ద్వారకనాథరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేపర్లు చింపితే పదవులు వచ్చాయి..!

● వైసీపీ ఎంపీటీసీలపై టీడీపీ ఎంపీటీసీ ధ్వజం ● అభివృద్ధి పనులపై అధికారుల నిలదీత ● వాడివేడిగా మండల సమావేశం


అభివృద్ధి పనులపై అధికారులను నిలదీస్తున్న ఎంపీటీసీ రెడ్డిప్రసాద్‌నాయుడు

గుర్రంకొండ, జూలై 15:వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో అధికారులను అడ్డుపెట్టుకొని నామినేషన్లు చించివేస్తే కొందరు వైసీపీ ఎంపీటీసీలకు పదవులు వచ్చాయని చెర్లోపల్లె టీడీపీ ఎంపీటీసీ రెడ్డిప్రసాద్‌నాయుడు ధ్వజమెత్తారు. గుర్రంకొండ మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ సీతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై అధికారులు వివరాలు ఇవ్వాలని ఎంపీటీసీ రెడ్డిప్రసాద్‌నాయుడు సమావేశంలో నిలదీశాడు. గతంలో జరిగిన సమావేశాలకు సభ్యులు వచ్చి వెళ్లిపోవడం తప్ప అభివృద్ధి పనులపై చర్చించిన దాఖలాలు లేవన్నారు. దీంతో మూడేళ్లలో మండలంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. అంతట సమావేశంలో ఉన్న గుర్రంకొండ-2 వైసీపీ ఎంపీటీసీ ఖదీరుల్లా అడ్డుతగలాడు. దీంతో రెడ్డిప్రసాద్‌నాయుడు తాను రెండు సార్లు ప్రజలు ఓట్లు వేస్తే భారీ మెజారిటీతో ఎంపీటీసీగా గెలిచానని మీ మాదిరిగా అధికారులు ఎన్నికల్లో పేపర్లు చింపితే పదవులు రాలేదని ఘాటుగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేసి గెలిస్తేనే విలువ ఉంటుందన్నారు. అనంతరం అధికారులు మూడేళ్లలో జరిగిన అభివృద్ధి పనులపై వివరాలను ఇస్తామని చెప్పడంతో శాంతించారు. అలాగే గుర్రంకొండ పట్టణంలో ఎరువుల దుకాణాల్లో నకిలీ ఎరువులను ఇష్టానుసారంగా విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఓ ఎంపీటీసీ వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. ఎరువుల దుకాణాలపై దాడులు చేసి రైతులకు నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల బిల్లులను సకాలంలో చెల్లించాలని అధికారులకు తెలిపారు. అలాగే గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సమీన్, ఎంపీటీసీ, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గంజాయి ముఠాల ఆటకట్టు

మదనపల్లె టౌన్, జూలై 15: రాష్ట్రంలో గంజాయి విక్రయించే, రవాణా చేసే ముఠాల ఆట ఇక సాగదని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్‌తేజ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రెచ్చిపోయిన గంజాయి స్మగ్లర్లను టీడీపీ అధికారంలోకి వస్తూనే ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గంజాయి ముఠాలను పట్టుకుంటోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 50 మందికి పైగా గంజాయి ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి ముఠాలను ఊడ్చివేస్తారన్నారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు

మదనపల్లె టౌన్, జూలై 15: మదనపల్లె సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్(స్వయం ప్రతిపత్తి) హోదా ఇస్తూ యూజీసీ ఉత్తర్వులు జారీ చేసిందని కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, డెరెక్టర్ రామలింగారెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఇది వరకే ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు పొందిందని, ఇప్పుడు అటానమస్ గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. దీంతో విద్యార్థుల పారిశ్రామిక శిక్షణకు దోహదపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

పౌర్ణమికి తిరువణ్ణామలైకు ఆర్టీసీ బస్సులు

మదనపల్లె అర్బన్, జూలై 15: మదనపల్లె నుంచి పౌర్ణమికి తిరువణ్ణామలైకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు వన్ డిపో మేనేజరు వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈనెల 20న తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణకు అల్ట్రా డీలక్స్ బస్సులు రెండు నడుస్తాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు. రానుపోను ఒకరికి బస్సు ఛార్జీలు రూ. 805 నిర్ణయించామన్నారు. మరెన్నీ వివరాలకు ఈ ఫోన్ నెంబర్లకు 7382875034, 7382876638, 7382875460, 9441646104లకు సంప్రదించాలని ఆయన కోరారు.

శివపురానికి ఆర్టీసీ బస్సు నడపండి

పెద్దమండ్యం, జూలై 14: గాలివీడు నుంచి వయా పెద్దమండ్యం, శివపురం, కోటకొండ మీదుగా మదనపల్లికు ఉదయం వేళల్లో ఆర్టీసీ బస్సు నడపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. శివపురం, గొల్లపల్లి, కనకంటివారిపల్లి, బుసిరెడ్డిగారిపల్లి, పాపాతాతగారిపల్లి, వెలిగల్లు తదతర గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ప్రస్తుతం మదనపల్లి నుంచి కోటకొండ, వెలిగల్లు, శివపురం, సిద్దవరం, పెద్దమండ్యం మీదుగా గాలివీడుకు బస్సు వెళ్లి తిరిగి ఆదే బసు సాయంత్రం 4 గంటలకు వస్తుందని తెలిపారు. అయితే ఉదయం వేళల్లో గాలివీడు నుంచి మదనపల్లి ఆర్టీసీ బసు నైట్‌అవుట్‌ను శివపురం మీదుగా నడిపితే విద్యార్థులకు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని శివపురం గ్రామస్థులు తెలిపారు. ఈ వివరాలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీకెళ్లినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఉదయం వేళల్లో గాలివీడు నుంచి శివపురం మీదుగా మదనపల్లెకు బస్సు నడపాలని వారు కోరుతున్నారు.

బీసీజీ టీకా తప్పనిసరి

వాల్మీకిపురం, జూలై 15: బీసీజీ టీకా ప్రతి ఒక్కరూ తప్పకుండా వేయించుకోవాలని వాల్మీకిపురం మండల నగిరిమడుగు పీహెచ్‌సీ వైద్యులు కీర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంకులో సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ 50మందికి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపైదాడి.. ముగ్గురు మహిళల అరెస్టు

మదనపల్లె అర్బన్, జూలై15: వ్యభిచారం గృహంపై వన్‌టౌన్ పోలీసులు దాడి చేసి ముగ్గురు మహిళను సోమవారం అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ వల్లిబసు తెలిపారు. పోలీసుల కథనం మేరకు స్థానిక పట్టణంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

వైసీపీకి మాజీ సర్పంచు రాజీనామా

పీలేరు, జూలై 15: పీలేరు మాజీ సర్పంచు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్‌హుమయూన్ సోమ వారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతోపాటు పీలేరు మండల వైసీపీ ఉపాధ్యక్షుడిగా ఉన్న షాజహాన్, ఆయన మరో ఇద్దరు సలీం, జహంగీర్‌లు కూడా వైసీపీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు వారు వివరించారు.

బి.కొత్తకోటలో భారీ ఇసుక డంప్ సీజ్


బి.కొత్తకోట వద్ద ఇసుకను సీజ్ చేస్తున్న అధికారులు

బి.కొత్తకోట, జూలై15: బి.కొత్తకోట పట్టణశివారులో భారీ ఇసుక డంప్‌ను సోమవారం అధికారులు సీజ్ చేశారు. పట్టణ శివారులో బీరంగి పంచాయతీ పరిధిలోని సర్వేనంబరు 168లో ఇసుక అక్రమంగా నిల్వచుంచినట్లు సమాచారం రావడంతో రెవెన్యూ, పోలీస్, ఎస్‌ఈబీ అధికారులు తమ సిబ్బందితో కలిసి సంబంధిత స్థలానికి వెళ్లి పరిశీలించారు. సదరు ఇసుక పీయల్ఆర్ కంపెనీకి చెందినదిగా గుర్తించారు. వైసీపీ అధికారంలో ఉండగా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఇసుకక్వారీల నుంచి టిప్పర్లతో ఇసుకను తరలించారు. నిరంతరంగా సాగిన ఈ ప్రక్రియలో పలుప్రాంతాలలో ఇసుకను నిల్వచుంచినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బీరంగి పంచాయతీ వర్రోళ్లపల్లె వద్దనున్న ఓ క్వారీ సమీపంలో 3472 క్యూబిక్ మీటర్ల ఇసుకను డంప్ చేసి ఉండడంతో సీజ్‌చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, ఏఎస్ఐ బొజ్జేనాయక్, సర్వేయర్ శ్రీవాణి, మైన్స్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం పంచాయతీ వడుగులవారి పల్లె సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను సీజ్‌చేసినట్లు ఏఎస్ఐ బొజ్జేనాయక్ తెలిపారు. ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లగా గ్రామానికి చెందిన చలపతి తన సొంత ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తూ ఎటువంటి అనుమతులు లేకపోవడంతో టాక్టర్‌ను సీజ్‌చేసి కేసునమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మదనపల్లె అర్బన్, జూలై15: మండలంలోని కట్టుబావిలో మండల ప్రాథమిక పాఠశాలల్లో చదవుతున్న విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సోమవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్దికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్కూల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకుఉన్నతంగా చదువులు అందించడానికి ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగోపాల్, సీఆర్పీ రమణ, టీడీపీ నాయకులు వెంకటరమణ, బాలకృష్ణయాదవ్, సుధాకర్, ఈశ్వర, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ


విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జనసేవా ఫౌండేషన్ సభ్యులు

పెద్దతిప్పసముద్రం జూలై 15 : మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జనసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, వాల్ చార్ట్ లను పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని మద్దయ్యగారిపల్లెలో మండల విద్యాశాఖాధికారి నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు వాటిని అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పేద విద్యార్థుల పట్ల బాధ్యతతో ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన జనసేవాఫౌండేషన్ వ్యవస్థాపకులైన గణేష్, హరీష్ రాజశేఖర్‌లను అభినందించారు. జేఎస్ఎఫ్ టీం సభ్యులు మాట్లాడుతూ పలు పాఠశాలలకు విద్యా సామగ్రిని అందించినట్లు తెలియచేశారు.

రైతులకు సబ్సిడీ గడ్డి విత్తనాలు పంపిణీ

వాల్మీకిపురం, జూలై 15: పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా సోమవారం వాల్మీకిపురం పశువైద్య కేంద్రంలో ఏడీఏ నీరజ రైతులకు 75శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏడీఏ నీరజ మాట్లాడుతూ వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు 48మెట్రిక్ టన్నుల గడ్డి విత్తనాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తంబళ్లపల్లె, జూలై 15: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వలన తల్లికి, బిడ్డకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి గైనకాలజిస్ట్ తేజశ్విని పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ.. గర్భిణులు వారి పరిధిలోని ఆశాకార్యకర్త, ఏఎన్ ఎం దృష్టికి తీసుకువెళ్లి ఆసుపత్రిలో క్రమం తప్ప కుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు యోగభోగేశ్వరడికి రుద్రాభిషేకం

మదనపల్లె అర్బన్, జూలై15: స్థానిక చిప్పిలిలోని మడికయ్యల శివాలయంలో బుధవారం ఆషాఢ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని యోగభోగేశ్వరుడికి రుద్రాభిషేకం నిర్వహిస్తునట్లు ఆలయ ప్రధాన అర్చకుడు విశ్వేశ్వర ప్రసాద్ తెలిపారు. ఉదయం 6 గంటలకు మహాన్యాస పూర్వకంగా అర్చనలు, అభిషేకాలతోపాటు రుద్రాభిషేకం నిర్వహిస్తామన్నారు.

మార్కెట్‌లో లారీలు హద్దులు దాటకుండా చూడండి

● ట్రాఫిక్ అదుపుతప్పితే చర్యలు ● ఎమ్మెల్యే షాజహాన్‌బాషా
● జాక్‌పాట్, వేలం సమయాలపై రైతుల ఫిర్యాదులు


రైతులు, మండి యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, జూలై 15: మదనపల్లె టమోటా యార్డులో లారీలు ఇష్టానుసారంగా నిలబెట్టి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదేశించారు. సోమవారం స్థానిక మార్కెట్‌యార్డులో రైతులు, మండీ యజమానులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ మార్కెట్‌లో మండీ యజమానుల స్థలాలలోనే లారీలు నిలిపి టమోటాలు లోడింగ్ చేయాలని వారి హద్దులు దాటి రోడ్లపై నిలపకూడదన్నారు. మార్కెట్‌కు ఉన్న రెండు గేట్లు తెరచి ఉంచి లోపలికి వెళ్లే లారీలను ఒక గేటు, బయటకు వెళ్లే లారీలను ఇంకో గేటులో అనుమతించాలన్నారు. రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం రేట్లు పెరుగుతున్నాయని, చాలా మంది మండీ యజమానులు 10శాతం కమీషన్ తీసుకోవడంతో పాటు, జాక్‌పాట్లు పెడుతున్నారని అంతే కాకుండా బహిరంగ వేలంలో పాడిన ధరకు పట్టీలో వేసే ధరల్లో తక్కువ చూపిస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. టమోటా వేలం పాటల సమయం మారిస్తే కూడా తాను నష్టపోతామని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై విచారించి తక్షణం మార్కెట్‌లో మార్పులు తీసుకురావాలని మార్కెట్ యార్డు కార్యదర్శి అభిలాష్‌ను ఆయన ఆదేశించారు. రైతుల విశ్రాంతి గదులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశం మార్కెటింగ్‌శాఖ ఏడీఎం త్యాగరాజు, మండీ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

కెమికల్స్ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు ఉండాలి


మాట్లాడుతున్న ఆర్డీవో హరిప్రసాద్

మదనపల్లె టౌన్, జూలై 15: మదనపల్లె డివిజన్‌లో కెమికల్స్ ఉపయోగించే పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆర్డీవో హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో లోకల్ క్రైసిస్ గ్రూపు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లో పలు పాల డెయిరీలు, ఫుడ్ తయారు చేసే ఫ్యాక్టరీలు, స్పిరిట్ ఫ్యాక్టరీల్లో అమోనియ కెమికల్‌ను ఉపయోగిస్తున్నాయన్నారు. మండే స్వభావం వున్న అమోనియ కెమికల్ ఉపయోగించే ఫ్యాక్టరీలలో తప్పని సరిగా భద్రత ఏవిధంగా ఉందో గ్రూపు సభ్యులు పరిశీలించాలన్నారు. ముఖ్యంగా చాలా చోట్ల మాన్యువల్‌గానే అమోనియ వినియోగిస్తున్నారని, అలా కాకుండా సెన్సార్ పరికరాలను ఏర్పాటు చేయాలని, కట్ ఆఫ్ అలారంలు ఏర్పాటు చేయాలన్నారు. పర్సనల్ ప్రొటెక్షన్ సేఫ్టీ చూసుకోవాలన్నారు. దీంతో పాటు స్పేర్ అమోనియ పరికరాలు ఉంచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో రాజీ పడకూడదని ప్రతి 45 రోజులకు కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించాలన్నారు. ఏడాదిలో రెండు సార్లు మాక్‌డ్రిల్ నిర్వహించాలని, ఇందుకు మిగిలిన ఫ్యాక్టరీల నిర్వాహకులు హాజరుకావాలన్నారు. సమావేశంలో పరిశ్రమల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు భూ సమస్యలే అధికం

మదనపల్లె టౌన్, జూలై 15: మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భూ సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం ఆర్డీవో హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని 11 మండలాల నుంచి 28 మంది వచ్చి అర్జీలు సమర్పించారు. ఇందులో ఎక్కువగా డీకేటీ భూములను వారసులు కాకుండా ఇతరులు కొనుగోలు చేయడం, వాటిని విక్రయించడం తదితరాల వాటిపై ఫిర్యాదు వచ్చాయి. ఆయా మండల తహసీల్దార్‌లకు అర్జీలు, ఫిర్యాదులను రెఫర్ చేసిన ఆర్డీవో వాటిపై విచారించి నిర్దేశిత కాలంలో పరిష్కారం చూపాలని, లేకుంటే సరైన సమాధానం అర్జీదారునికి పంపాలని ఆదేశించారు.

పక్కా ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నాగరాజు, పక్కన ఎంపీడీవో కృష్ణమూర్తి

తంబళ్లపల్లె, జూలై 15: మండలంలో ప్రభుత్వం నుంచి మంజూరైన పక్కా ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి నాగరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమూర్తితో కలసి పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఇళ్ల నిర్మాణాల పురోగతి, శానిటేషన్, తాగునీరు తదితర వాటిపైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలు ఆయా స్టేజీలలో పూరైన వాటికి సకాలంలో బిల్లులు పెట్టి నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుద్యంపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతోపాటు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనానికి పరిసరాల పరిశుభ్రత అవసరం


ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు, వైద్య సిబ్బంది

పీలేరు, జూలై 15: ఆరోగ్యకర జీవనానికి పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమని పీలేరు ఏపీఎం లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. తలపుల పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు సోమవారం వెలుగు కార్యాలయంలో 'అధిక వర్షాలు-ఆరోగ్య నియమాలు' అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన గాలి, నీరు, ఆహారం, పరిసరాలు, మన ఆరోగ్యకర జీవనానికి ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యకర నియమాలు పాటించకుంటే డయేరియా, టైఫాయిడ్, పచ్చకామెర్లు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హెచ్ఈ కొండయ్య, ఏఎన్ఎం విజయుమారి, సీహెచ్‌వో ఆయేషా, ఆశాలు, సీసీలు, వీవో లీడర్లు పాల్గొన్నారు.

సంఘంలోని సభ్యులందరికి స్త్రీనిధి మంజూరు

పెద్దమండ్యం, జూలై 14: వెలుగు మహిళా సంఘాలలోని అర్హులైన సభ్యులందరికి స్త్రీనిధి మంజూరు చేస్తారని ఏపీఎం మధుశేఖర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం పెద్దమండ్యం స్త్రీశక్తి భవనంలో సంఘమిత్రల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గతంలో వెలుగు సంఘాలలలోని 6 మంది సభ్యులకు స్త్రీనిధి మంజూరు చేశారు. ప్రస్తుతం 10 మంది ఉన్న వెలుగు సంఘంలోని మహిళా సభ్యులందరికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. తీసుకున్న రుణం నిధులు సకాలంలోనే చెల్లించాలన్నారు. సంఘాలల్లోని కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఈ నిధుల సంఘాలకు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

మొహర్రం సందర్భంగా పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు

కలికిరి, జూలై 15: మొహర్రం పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలలకు మంగళవారం ఐచ్ఛిక (ఆప్షనల్) సెలవు దినంగా జిల్లా విద్యా శాఖ అనుమతించినట్లు ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్నాయి. ఈ మేరకు సోమవారం డీఈవో ఆదేశాలు జారీ చేశారని వివరించారు. మొహర్రం పండుగ కోసం బుధవారం యథాతథంగా ప్రభుత్వ సెలవు దినంగా ఉంటుందన్నారు. అయితే 2024-25 విద్యా సంవత్సరంలో ఉన్న ఐచ్ఛిక సెలవు దినాల్లో మొదటి ఐచ్ఛిక సెలవుగా మంగళవారం ఉపయోగించుకునేందుకు అనుమతించినట్లు చెప్పారు.

కౌలు రైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దమండ్యం, జూలై 14: కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో బి. సురేష్‌బాబు పేర్కొన్నారు. పెద్దమండ్యంలో సోమవారం ఏవో మాట్లాడుతూ దరఖాస్తుదారులు రైతు సేవా కేంద్రాలలో (గత ఆర్బీకేలు) దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌలు రైతు గుర్తింపు కావాలసిన వారు భూమి యజమాని పాసుపుస్తకం, భూమి యజమాని ఆధార్ కార్డు, కౌలు రైతు ఆధార్‌కార్డు, కౌలు రైతు బ్యాంక్ అకౌంట్ పుస్తకాలన్ని జిరాక్స్ కాపీలను తీసుకు రావాలన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాలకు సంప్రదించాలన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

తంబళ్లపల్లె, జూలై 15: ప్రజల నుంచి వచ్చే సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని తంబళ్లపల్లె టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తహసీల్దారును కోరారు. సోమవారం కూటమి నాయకులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు బ్రహ్మయ్యను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమయ్యే కుల, నివాస తదితర ధృవపత్రాలను సకాలంలో అందించాలని, రైతులు, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ, భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోముశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తినాయుడు, క్లస్టర్ ఇంచార్జి బేరిశీన, జయరాంరెడ్డి, తరుగు శివారెడ్డి, పురుషోత్తం, వెంకటరెడ్డి, గంగులరెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణనాయుడు, శ్రీనివాసులు, మ్యూజికల్ శివ, టైల్స్ శీన, ఎమ్మార్పీఎస్ జగదీష్, భాస్కర్, అశోక్, మధు, మల్లీ, వెంకటసిద్దులు తదితరులు పాల్గొన్నారు.